విశాలాంధ్ర

వైఎస్ఆర్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా

బుధవారం 27, మార్చి 2024 | 8 పేజీలు

ముందస్తు ప్రణాళికతో..

వేసవి ఎద్దడిని అధిగమిద్దాం

- గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో తాగునీటి కొరత రాకుండా చర్యలు చేపట్టాలి
- వడదెబ్బ తగలకుండా ప్రతి ఒక్కరూ స్వీయ జాగ్రత్తలు పాటించాలి
- ఎన్నికల కోడ్ ఉల్లంఘన కాకుండా జిల్లా వ్యాప్తంగా విరివిగా చలివేంద్రాలను ఏర్పాటు చేయాలి
- అధికారులు, స్వచ్ఛంద సంస్థల సహకారం తప్పు.. రాజకీయ పార్టీల ప్రమేయం ఉండకూడదు

-వార్త4లో

:జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు

అడుసు తొక్కేదెలా..

అడుగువేసేదెలా...

అధ్వానస్థితిలో వేంపల్లె ప్రధాన రహదారి

-వార్త 8లో

ఇక మేమంతా

సిద్ధం

నేడు ఇడుపులపాయ నుంచి బస్సు యాత్ర

ఏర్పాట్లు పూర్తిచేసిన వైసీపీ శ్రేణులు

-వార్త4లో

ప్రజాగళం బహిరంగ సభకు సర్వం సిద్ధం

- టిడిపి అధినేత చంద్రబాబుకు అపూర్వ స్వాగతం పలుకుదాం
- జయప్రదం చేయాలని షాజహాన్ బాషా శ్రేణులకు పిలుపు

-వార్త 4లో

తాగునీటి సమస్యను పరిష్కరించండి

విశాలాంధ్ర – మైదుకూరు : మైదుకూరు మున్సిపాలిటీ పరిధిలో సరాయి పల్లి రోడ్డు 11, 12వ వార్డులో గత కొన్ని రోజులుగా త్రాగునీరు లేక ఇబ్బందులు పడుతున్నారు. దీనితో అక్కడి ప్రజలు పెద్ద ఎత్తున త్రాగునీరు అందించాలని మున్సిపల్ కార్యాలయాన్ని ముట్టడించారు. నీరు రెండు రోజులకు ఒక ట్యాంకి నీరు పంపిస్తు న్నారు. ఒక ఇంటికి కేవలం పది బిందేలను ఇవ్వాలని సిబ్బందికి చెప్పారు. ఆ పది బిందెల నీళ్లను ఎలా వాడుకోవాలో అర్థం కావడం లేదని ప్రజలు ఎద్దేవా చేశారు.అర కోర నీరు ఎలా సరిపోతాయని కమిషనర్ గారిని ప్రశ్నించారు.మీరు పంపిస్తున్న నీరు సరిపోవటం లేదని శాశ్వత పరిష్కారం కావాలనిమీరు బోరు వేస్తారా లేకుంటే మా సొంత నిధులతో బోర్ వేసుకోవడానికి పర్మిషన్ అయినా ఇప్పించండి అని ప్రజలు కోరడం జరిగింది. కమిషనర్ స్పందిస్తూ రోజు ట్యాంకీలతో నీళ్లు పంపిస్తూ త్వరలో మీ నీటి పరిష్కారానికి స్వస్తి పలుకుతానని మాట ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాకెట్ రఫీ, అక్బర్, మాచనూరు సుబ్బరాయుడు, సూరి, పాల్గొన్నారు.

శ్రీరామాలయ అభివృద్ధికి విరాళం

విశాలాంధ్ర– గాలివీడు : శ్రీరామాలయం అభివృద్ధి పనుల నిర్మాణా నికి రూ.1 లక్ష 1116/– రూపాయలు ప్యారంపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచి గీదర ఈశ్వర రెడ్డి వారి కుమారులు గీదర ధర్మా రెడ్డి, ఎన్ఆర్ఐ గీదర నాగ భూషణ్ రెడ్డిలు ఒక లక్ష 1116/– రూపాయలను విరాళంగా అందించి తన ఔదార్యాన్ని చాటుకున్నారని శ్రీ రామాలయ కమిటీ సభ్యులు పేర్కొన్నారు.మండలకేంద్రం గేటు వద్ద గల శ్రీ రామాలయంలో పలు అభివృద్ధి పనుల నిర్మాణానికి తన వంతు సహకారంగా ఈ విరాళాన్ని అందించినట్లుగీదర కుటుంబ సభ్యులు తెలిపారు. గతంలో కూడా వీరు మండలంలో గీదర రెడ్డెమ్మ మెమోరియల్ ట్రస్ట్ ద్వారా పలు సేవా కార్యక్రమాలు నిర్వహించి గాలివీడు మండల ప్రజల మన్ననలను పొందారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ బ్రహ్మానంద రెడ్డి, ప్రమోద్ స్వామి, వీరారెడ్డి,సిద్దారెడ్డి, రామ్మూర్తి, ఉమాపతి రెడ్డి, మధు, రెడ్డిప్పరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మంచినీటి సమస్యను పరిష్కరించండి

విశాలాంధ్ర– సిద్ధవటం : సిద్ధవటం మండలం మాధవరం మేజర్ గ్రామపంచాయ తీ భద్రాద్రి భావనారాయణ స్వామి వీధిలో మంచి నీళ్లు వారం రోజుల నుండి రావడం లేదని మహిళలు ఆగ్రహం వ్యక్తం చేశారు. మహిళలు మీడియాతో మాట్లాడుతూ మా ప్రాంతం లో మంచినీళ్లు రాక అవస్థలు పడుతున్నామని మంచినీళ్లు కూడా కొనుక్కునే పరిస్థితి ఏర్పడిందని సమస్య పరిష్కారం చేయాలని మహిళలు ఖాళీ బిందెలతో ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామ పంచాయతీ సెక్రటరీ లక్ష్మీ నరసయ్య వివరణ కోరగా ఆ ప్రాంతంలో మంచినీటి సమస్య పరిష్కారం దిశగా ఏర్పాటు చేస్తున్నామని ఆర్డబ్ల్యూఎస్ సంబంధించిన బోరు రిపేర్ లో ఉందని సమస్య పరిష్కారం రెండు రోజులు అవుతుంది అని గ్రామపంచాయతీ సెక్రటరీ లక్ష్మీ నరసయ్య తెలియజేశారు.

27 నుంచి వైవీయూ మార్నింగ్ కళాశాల తరగతులు

విశాలాంధ్ర–కడప వైవీయూ : యోగివేమన విశ్వవిద్యాలయ పీజీ కళాశాల తరగతులు ఈ నెల 27వ తేదీ నుంచి ఒంటిపూట తరగతులు నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపల్ ప్రొఫెసర్ ఎస్.రఘునాథ రెడ్డి తెలుపారు. ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు తరగతులు ఉంటాయన్నారు. వేసవి ఉష్ణోగ్రతల దృష్ట్యా విద్యార్థుల సౌకర్యార్థం ఈ నిర్ణయం తీసుకున్నామన్నారు. బోధనేతర సిబ్బంది యధావిధిగా ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల వరకు పని వేళలు ఉంటాయన్నారు.

చెరువుల ఆక్రమణలను అరికట్టాలి

విశాలాంధ్ర–బ్రహ్మంగారి మఠం: మండల పరిధిలోని తోట్లపల్లె పంచాయతీ పరిధిలో ఉన్న పాపిరెడ్డిపల్లె పొలం సర్వేనెంబర్ 123, 158లు గల చెరువు ఆక్రమణకు గురై గతంలో 1905 కంటే ముందు బ్రిటీష్ ప్రభుత్వం ఏర్పాటుచేసిన చెరువు కట్ట పశువులకు దాహం తీర్చేందుకు భూగర్భ జలాలు అక్కడి నిల్వ ఉంటూ ఉన్నాయి. అక్కడే స్మశాన వాటిక కూడ ఉండేది అని కొంతమంది ఆ సర్వే నెంబర్‌పై కన్ను వేసి చెరువును సాగుగా తయారు చేసుకునేందుకు సిద్ధం చేశారని, అక్కడ కట్టపైన పోలేరమ్మ గుడి వద్ద జంతుబలిలు ఇచ్చి మొక్కుబడులు చెల్లించుకునే వారని అదేవిధంగా అమరావతికి వెల్లే ప్రధాన రహదారి మల్లెపల్లె నుండి చెంచయ్యగారి పల్లె, గ్రామ సమీపము నుండి పాపిరెడ్డిపల్లె గ్రామంలోకి రహదారి ఏర్పాటుకోసం మైదుకూరు ఎమ్మెల్యే చొరవతో రోడ్డు నిర్మాణానికి 9.28లక్షల రూపాయలు నిధులతో పనులను ప్రారంభించారు. ఈ రోడ్డు నిర్మాణం బి.కోడూరు మండలం కాన గొడుగునూరు వరకు మారి సోమిరెడ్డిపల్లె కొండ వారిపల్లె గ్రామాలకు కూడ ఉపయోగంగా ఉంటుం దని కొంతమంది అడ్డుకొని రోడ్డుకు కింద, ప్రక్కన దారి ఏర్పాట్లు చేశారని గతంలో ఉన్న చెరువు కట్ట దారి కావాలని గ్రామస్తులు కోరుతున్నారు. పాపిరెడ్డి పల్లె ఎస్సీ కాలనీలో 80కుటుంబాలు యాదవ్, 100కుటుం బాలు, బీసీ కాలనీ 70కుటుంబాలు, దూదేకుల 30కుటుంబాలు ఉన్నారని పూర్వం పెద్దవాళ్ల కాలం నుండి అక్కడనే స్మశాన వాటికను ఉపయోగిం చుకునే వారని అక్కడే పోలేరమ్మ గుడి నిర్మాణంగా ఉండేదని, 123సర్వే నెంబర్‌లోని 14.87సెంట్లు ఉందని ఈసర్వే చెరువు ఉండేదని చెరువు ఆక్రమణ కు గురి కాకుండా అధికారులు, అక్రమాలకు గురి కాకుండా చూడాలని రోడ్డు నిర్మాణం కూడ చెరువు పై నుంచి రావాలని గ్రామస్తులు తెలియజేస్తున్నారు. లేని పక్షంలో గ్రామ ప్రజలంతా ఆందోళన కార్యక్రమం చేపడతామని గతంలో కూడ అధికారులకు ఫిర్యాదు చేశామని ఇప్పుడు మీడియా సమక్షంలో గ్రామస్తులు సమస్యలు తెలిపామని లేని పక్షంలో జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేసి గ్రామస్తులంతా ఆందోళన కార్యక్రమానికి సిద్ధమని తెలిపారు.

ఆత్మహత్య చేసుకున్న చేనేత కుటుంబాన్ని ఆదుకోవాలి

విశాలాంధ్ర– కడప కార్పొరేషన్ : ఆత్మహత్య చేసుకున్న చేనేత కుటుంబాన్ని ఆదుకోవాలని బీసీ సంక్షేమ సంఘం నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం ప్రెస్‌క్లబ్లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బిసి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు లింగమూర్తి, పార్లమెంటు అధ్యక్షులు రామాంజనేయులు, ఉపాధ్యక్షుడు కళ్యా సుధాకర్‌లు మాట్లాడుతూ ఒంటిమిట్ట మండలం కొత్త మాధవరం గ్రామానికి చేనేత కుటుంబానికి చెందిన సుబ్బారావు భార్య, పద్మావతి, కూతురు వినయ, ఆత్మ హత్యకు కారకులైన రెవెన్యూ అధికారులు, అధికార పార్టీ నేతల పై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని కోరారు. న్యాయ విచారణ జరపాలని మృతుని కుమార్తెకు ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని కోరారు. తిరిగి భూమి వారికి అపాచెప్పాలన్నారు. ఆత్మహత్య చేసుకున్న కుటుంబానికి రూ.30 లక్షల ఎక్స్ గ్రేషియ ఇవ్వాలని డిమాండ్ చేశారు. బాధిత కుటుంబాన్ని పరామర్శించినట్లు చెప్పారు. రూ.15 వేలు తమకు తోచిన ఆర్థిక సహాయం అందజేశామని చెప్పారు. ఇంటి యజమాని వ్యసనాలకు బానిస అయినట్లు ప్రచారం చేయడం సరికాదన్నారు. రైతు భరోసా ప్రతి ఏడాది వచ్చేదని, కొన్ని సంవత్సరాలుగా ఆగిపోయి దని పేర్కొన్నారు. ఈ విషయాన్ని రెవెన్యూ అధికారుల దృష్టికి తీసుకువెళ్తే ఆ భూమి మీకు సంబంధించింది కాదని చెప్పడంతో మనస్థాపానికి గురయ్యారని తెలిపారు. మూడు ఎకరాల స్థలాన్ని తిరిగి మృతుని కూతురు పేరుతో ఆన్లైన్ చేయించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో బిసి సంక్షేమ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ గోవిందు నాగరాజు, నాయకులు త్రివిక్రమరావు, సుబ్బారావు, ఆదినారాయణ, నరసింహ, సంటెన్న పాల్గొన్నారు

కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఐదు గ్యారెంటీలు: తులసిరెడ్డి

విశాలాంధ్ర–వేంపల్లె: కాంగ్రెస్‌పార్టీ అధికారం లోకి రాగానే ఐదు గ్యారెంటీలను అమలు చేస్తామని పీసీసీ మీడియా చైర్మన్ తులసిరెడ్డి పేర్కొన్నారు. వేంపల్లెలో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు కూడా రైతు పక్షాన నిలస్తుందన్నారు. అందుకే రైతు మిత్ర పార్టీ అంటారన్నారు. బిజెపి,వైకాపా,టిడిపిలు రైతు వ్యతి రేక పార్టీలు అన్నారు. ఐదు గ్యారెంటీలలో రైతుల కోసం కాంగ్రెస్ పార్టీ కిసాన్ న్యాయ పథకం క్రింద 5 గ్యారెంటీ ను ప్రకటించిందన్నారు. పంటలకు కనీస మద్దతు ధరకు చట్టబద్ధత కల్పించడం జరుగుతుం దన్నారు. వ్యవసాయ రుణ మాఫీ కమీషన్‌ను ఏర్పా టు చేయడం.ఆ తర్వాత పంట నష్టం జరిగిన 30 రోజుల్లోపల రైతుల ఖాతాల్లో పంటల బీమా డబ్బు వేయడం జరుగుతుందన్నారు. రైతులకు అను కూలంగా ఎగుమతి దిగుమతి విధానాన్ని రూపొందిం చడం జరుగుతుందన్నారు. గ్యారెంటీలు అమలు కావాలంటే కాంగ్రెస్ అధికారం లోకి రావాలని, అందుకు కాంగ్రెస్ అధికారం లోకి రావాలి అంటే హస్తం గుర్తుకు ఓటేయ్యాలని విజ్ఞప్తిచేశారు. దేశంలో ఏ పార్టీ కూడా గ్యారెం టీలను అమలుచేయ లేద న్నారు. కర్నాటక, తెలం గాణలో గ్యారెంటీలను అమలు చేసి ఇచ్చిన మాట నిలపుకున్న ఏకైనా పార్టీ కాంగ్రెస్ అన్నారు. రాబోవు ఎన్నికలలో కూడా ఆంధ్రప్రదేశ్‌లో ఐదు గ్యారెం టీలను అమలు చేసేం దుకు కాంగ్రెస్ సిద్ధంగా ఉందన్నారు. బిజెపితో విసిగి వేసారిన ప్రజలు మా ర్పు కోరుకుంటు న్నారన్నారు. ప్రస్తుతం దేశం లోనూ రాష్ట్రంలోనూ కాంగ్రెస్‌పార్టీ బలం పుంజుకుం టోం దన్నారు. కేంద్రంలో బిజెపి, రాష్ట్రంలో వైసీపీ ప్రభు త్వాలకు కాలం చెల్లిందన్నా రు. ప్రజా వ్యతిరేక విధా నాలను అనుసరించిన బిజెపి, వైసీపీలకు రాబోవు ఎన్నికల్లో ఘోర పరాభవం తప్పదని జోస్యం చెప్పారు. ఆంధ్రప్రదేశ్ అన్ని విధాలా అభివృద్ధి చెందాలంటే అందుకు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడమే ఏకైక మార్గమన్నారు. కావున ప్రజలు ఒక్కసారి కాంగ్రెస్‌ను గెలిపించాలని ఆయన విజ్ఞప్తిచేశారు.

గ్రామాలలో ఎన్నికల ప్రచారానికి సిద్ధం కావాలి: ఎమ్మెల్యే

విశాలాంధ్ర–బ్రహ్మంగారి మఠం: మండల పరిధిలోని గ్రామాల వారీగా ఎన్నికలలో ప్రచారానికి నేతలు సిద్ధం కావాలని మైదు కూరు ఎమ్మెల్యే రఘురామిరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం తన నివాసంలో ఎమ్మెల్యే రఘురామిరెడ్డి తన కుమారులు నాగిరెడ్డి, హర్షకుమార్ రెడ్డి(బాబుజీ)తో కలిసి బ్రహ్మం గారి మఠం మండల అధ్యక్షులు(ఎంపీపీ) వీరనారాయణరెడ్డి, వైకాపా సీనియర్ నాయకులు మరియు విశ్వబ్రాహ్మణుల సంఘం కార్పొరేషన్ డైరెక్టర్ గోడ్లవీటి సుబ్రమణ్యం, జడ్పీటీసీ రామగోవిందారెడ్డితో పాటు వివిధ పంచాయతీల సర్పంచులు, నాయకులతో, కార్యకర్తలతో ముచ్చటిం చారు. నేడు ప్రొద్దుటూరులో జరిగే ముఖ్య మంత్రి జగన్‌మోహన్ రెడ్డి బస్సుయాత్రను విజయవంతం చేయాలని వారికి తెలిపారు. మండలంలోని వైకాపా నాయకులు 14 సచివాలయం పరిధిలో నుండి కార్యకర్తలు, గృహసారథులు, బూత్ కన్వీనర్లు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అన్నారు. ఈ 45రోజులు నాయ కులు, కార్యకర్తలు వైకాపాను అధికారంలోకి తీసుకువచ్చేందుకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా కార్యదర్శి ఆలీవర్, సచివాలయం కన్వీనర్లు జోగయ్య, వైకాపా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి ఎద్దడి నివారణకు చర్యలు

విశాలాంధ్ర–వీరబల్లి : స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో మంగళవారం పంచాయతీ సెక్రటరీలు, డిజిటల్ అసిస్టెంట్లతో ఎంపీడీఓ రామచంద్రా రెడ్డి సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ గ్రామాలలో త్రాగునీటికి ఇబ్బంది లేకుండా త్వరితగతిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ ఏడాది ముందస్తుగానే అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతుండడంతో దీనిపై ప్రజలు అత్యంత జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. రెండు నెలల పాటు.. ఇదే పరిస్థితి వుండే అవకాశాలు ఉన్నందున ప్రజలు వడదెబ్బ బారిన పడకుండా తగిన జాగ్రత్తలు తీసుకునేలా అవగాహన కల్పించా లన్నారు. ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందు బాటులో ఉంచుకునేలా చర్యలు తీసుకోవా లని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీలు, డిజిటల్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

నవసమాజ స్థాపనకు ఓటే మార్గం : తహశీల్దారు

విశాలాంధ్ర – రైల్వేకోడూరు : నవసమాజ నిర్మాణానికి ఓటు ఒక ఆయుధం, విలువైన ఇలాంటి ఆయుధంతో ప్రజా పాలనకు నిజాయితీపరులైన నాయకులు అవసరమని ఓటర్లలో చైతన్యం తీసు కురావాలని తహశీల్దారు ఆర్. శివరాముడు విద్యార్థులను కోరారు. మంగళవారం హెచ్ఎంఎం హైస్కూల్ లో జరిగిన ఓటర్ల అవగా హన సదస్సులో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ భవిష్యత్తు యువతపై ఆధారపడి ఉందన్నారు. పౌరులే భావిభారత నేతలు అవుతారన్నారు. సమాజంలో బాధ్యత గల పౌరుడిగా గుర్తింపు పొందాలంటే మొదట ఓటరుగా నమోదు కావాలన్నారు. సమాజంలో మార్పు తీసుకొచ్చేసత్తా యువతకే సాధ్యం అన్నారు. ఈ కాలం అక్షరాస్యత లేని వారు బాధ్యతగా ఓటు వేస్తున్న తరుణంలో చదువు కుంటున్న యువతపై ఎంత బాధ్యత ఉంటుందో ప్రతి ఒక్క విద్యార్థి ఆత్మపరిశీలన చేసుకోవాలన్నారు. ప్రజాస్వామ్యానికి వెన్నుముకలాం టి ఓటు హక్కు సామాన్యుడి చేతిలో వజ్రాయుధంగా ఉపయోగపడు తుందన్నారు. దానిని నిర్లక్ష్యం చేస్తే పటిష్టమైన ప్రజా భాగస్వామ్యం నిర్వీర్యం అవుతుందన్నారు. విద్యార్థిని విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ రాజశేఖర్, రెవెన్యూ సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి జగన్ తోనే సాధ్యం: ఎమ్మెల్యే

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తోనే అభివృద్ధి సాధ్యమని ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి పేర్కొన్నారు మంగళవారం దుద్యాల గ్రామంలోని పెద్దజంగంపల్లె, పెద్దకోడి వాండ్లపల్లె, గుండ్రేవాండ్లపల్లె, వడ్డపల్లె, అంకంవాండ్లపల్లె, కొత్తూరు హరిజనవాడ, పోత్రెడ్డిగారిపల్లె, ఊరగాయగుట్ట హరిజన వాడ, నాయునివారిపల్లె లలో ఇంటింటి ప్రచారం నిర్వహించి జగనన్న ప్రభుత్వంలో జరిగిన మేలును వివరించారు.మరింత అభివృద్ధి, సంక్షేమం అందాలంటే జగన్ ను మరోమారు ముఖ్యమంత్రిని చేయాలని, ఫ్యాను గుర్తుకు ఓట్లు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. బడుగు బలహీన వర్గాల అభివృద్ధి ధ్యేయంగా వైసిపి ప్రభుత్వం పని చేస్తుందన్నారు. బీసీలంటే వెనుకబడిన వర్గాలు కాదని, బీసీలంటే వెన్నెముక అని సీఎం జగన్ నిరూపించారన్నారు. .మంత్రివర్గం, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, నామినేటెడ్ పదవుల్లోనూ బీసీ కుటుంబం జన సముద్రంలా ఉందన్నారు. 82వేలమంది బీసీలు రాజకీయ సాధికారతతో పదవులు పొందారన్నారు. బిసి ల హృదయంలో జగన్, జగన్ హృదయంలో బిసి లు, ఉన్నారన్నారు.ఎన్నికల హామీల అమలులో సీఎం జగన్ దేశానికేఆదర్శంగా నిలిచారన్నారు. నియోజకవర్గ ప్రజల సంక్షేమమే ఊపిరిగా, అభివృద్ధే ధ్యేయంగా, ప్రాణం ఉన్నంతవరకు మరింత బాధ్యతతో, రెట్టింపు ఉత్సాహంతో పనిచేసి నియోజక వర్గ ప్రజల రుణం తీర్చుకుంటానన్నారు. నియోజక వర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధిలో ఆదర్శంగా తీర్చిదిద్దుతామన్నారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ మాజీ ఛైర్మన్ ఆవుల విష్ణువర్ధన్ రెడ్డి ,మాజీ జెడ్పిటిసి గొర్ల ఉపేంద్ర రెడ్డి ,రాయలసీమ విద్యాసంస్థల అధినేత ఆనందరెడ్డి ,సర్పంచులు ఉదయ్ కుమార్ రెడ్డి, వెంకటరమణ నాయక్, ఎంపిటిసి శ్రీధర్ రెడ్డి, జె సి ఎస్ కో కన్వీనర్ అమరనాథ రెడ్డి, వాయల్పాటి ఆనంద కుమార్ రెడ్డి, లక్ష్మీకర్ రెడ్డి, కిషోర్ రెడ్డి,శంకరయ్య నాయుడు, పిచ్చిరెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

ఇసుక వాహనాలు అడ్డుకుంటాం

మండల తాసిల్దార్‌కు వినతి పత్రం- వ్యవస్థలు సర్వనాశనం చేస్తున్న వైసీపీ ప్రభుత్వం

మండల టీడీపీ అధ్యక్షులు మోహన్ రెడ్డి, క్లస్టర్ ఇంచార్జ్ దశరథ నాయుడు

విశాలాంధ్ర- సిద్ధవటం : సిద్ధవటం మండలం జంగాల పల్లి ఇసుక క్వారీ నిలుపుదల చేయాలని సిద్ధవటం మండల తాసిల్దార్ మురాద్వావలీకి వినతి పత్రం సమర్పించిన సిద్ధవటం మండల తెలుగు దేశం పార్టీ అధ్యక్షుడు మోహన్ రెడ్డి క్లస్టర్ ఇంచార్జ్ దశరథ నాయుడు మాజీ సర్పంచ్ సుబ్బారెడ్డి సర్పంచ్ ప్రతినిధి శ్రీనివాసులు, వినతి పత్రం సమర్పించారు. జంగాలపల్లె పెన్నా నది రహదారి గుండా ఇసుక రవాణా అనుమతులు లేవని ఒంటిమిట్ట మండలం దర్గీ పల్లి పేరుతో రవాణా పేరుతో మా ప్రాంతంలో ఇసుక రవాణా చేయడం విడ్డూరంగా ఉందని ఆ ప్రాంతవాసులు ఆవేదన వ్యక్తం చేశారు. దర్గీపల్లి పెన్నా నదిలోకి రహదారి ఉంటే ఇసుక రవాణా జరగకుండా నిలుపుదల చేస్తామని మండల తాసిల్దార్ మురాద్వావలీ వారికి తెలియజేశారు. ఒంటిమిట్ట మండలం సంబంధించి మా గ్రామ పంచాయతీలో రవాణా జరిగితే అడ్డు కుం టామని తెలియ జేశారు. క్లస్టర్ ఇం చార్జ్ దశరథ నాయు డు మీడి యాతో మా ట్లాడు తూ రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం వ్యవస్థలు సర్వనాశనం చేస్తుందని ఒంటిమిట్ట మండలం సంబంధించిన ఇసుక రవాణా మా జంగాలపల్లి గ్రామ పంచాయతీలో రవాణా జరగడం విడ్డూరంగా ఉందని మండల యంత్రాంగం వ్యవస్థలు ఏమైపోయాయో ఎక్కడ ఒంటిమిట్ట ఎక్కడ సిద్ధవటం ఇక్కడ రవాణా చేయడం విడ్డూరంగా ఉందని గతంలో మేము కూడా ఇసుక రవాణా కాంట్రాక్ట్ చేశామని ఇంత బరితెగించి చేయలేదని దర్గీపల్లి పెన్నా నదిలోకి వెళ్లడానికి రహదారి ఉందని అధికారులు పరిశీలించి ఇసుక రవాణా నిలుపుదల చేయాలని లేనిపక్షంలో ఇసుక క్వారీ వద్ద ధర్నా చేస్తామని అన్నారు.

మాధవరం దుర్ఘటన రెడ్‌బుక్‌లో రాసుకుంటా

టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్

విశాలాంధ్ర- ఒంటిమిట్ట : వైసీపీ నేతల భూదా హానికి, రెవెన్యూ లంచగొండి అధికారుల దాహానికి బలైన చేనేత కార్మికుడు పాల సుబ్బారావు కుటుంబం మృతులకు కారకులైన వారి పేర్లను రెడ్‌బుక్‌లో నమోదు చేసుకుంటానని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ అన్నారు. మంగళవారం మంగళగిరిలో పాల సుబ్బారావు, అతని భార్య పాల పద్మావతి, కుమార్తె పాల వినయ చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే పాల సుబ్బారావు కుటుంబాన్ని అన్ని విధాలా ఆదుకుంటా మని వైసీపీ, లంచగొండి రెవెన్యూ అధికారుల భూ, ధన దాహానికి ఒక నిండు కుటుంబం బలైందని ఇది దుర్మార్గమైన చర్యని ఇంతవరకు కడప జిల్లా పౌరుడు ముఖ్యమంత్రి వైఎస్ జగన్, జిల్లా అధి కారులు గానీ ఆదుకోక పోవడం, పరామర్శించక పోవడం బాధాకర మన్నా రు. ఇప్పటికైనా రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ ప్రభుత్వ అధికారులు స్పందించి పాలసుబ్బారావు కుటుంబా నికి కోటి రూపాయల వంతున ఎక్స్‌గ్రేషి యా ఇవ్వాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశా రు. అలాగే పాల లక్ష్మీ ప్రసన్నకు ప్రభుత్వ ఉద్యోగం కల్పించి భద్రత కల్పించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ఇలాంటి దుర్ఘటనలు పునరావృ తం కాకుండా జిల్లా యం త్రాంగం రెవెన్యూ యంత్రా గం, పోలీసు యంత్రాంగం నీతినిజాయితీగా పనిచేయాలని సూచించారు.

మల్లూరమ్మతల్లీ...ప్రజలందరినీ చల్లగా చూడు తల్లీ: ఎమ్మెల్యే

విశాలాంధ్ర-రాయచోటి: మల్లూరమ్మతల్లీ... ప్రజలందరినీ చల్లంగా చూడు తల్లీ అంటూ ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి, జెడ్ పి మాజీ వైస్ చైర్మన్ దేవనాధ రెడ్డిలు ప్రార్థించారు. మల్లూరమ్మ తిరుణాల సందర్భంగా మంగళవారం వారు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయానికి విచ్చేసిన నేతలకు ఆలయకమిటీ, దేవాదాయ శాఖాధికారులు,స్థానిక ప్రజాప్రతినిధులు ఘన స్వాగతం పలికి వారి చేత పూజా కార్యక్రమాలు నిర్వహింపచేసి తీర్థ ప్రసాదాలు అందచేసి దుస్సాలు వతో సత్కరించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ జాతరలు తెలుగు సంస్కృతికి ప్రతీకలు గా నిలుస్తున్నాయన్నారు. వైభవంగా మల్లూరమ్మ తిరుణాల జరగడం హర్షణీయమన్నారు. జెడ్ పి మాజీ వైస్ చైర్మన్ దేవనాథ రెడ్డి మాట్లాడుతూ మల్లూరమ్మ తల్లి దయతో ప్రజలం దరూ సుభిక్షంగా ఉండాలన్నారు.

పలు విందులకు హాజరైన శ్రీకాంత్ రెడ్డి, దేవనాధరెడ్డి లు...: మల్లూరు తిరుణాల సందర్భంగా మల్లూరు కొత్తపల్లె లో సర్పంచ్ భూంసాని అంజలి లక్ష్మిరెడ్డి,మాజీ సర్పంచ్ చక్రపాణి రెడ్డి, మిషన్ చంద్రారెడ్డి,దిన్నెమీద పల్లె లో కాంక్రీట్ మెస్త్రీ గురునాధ, మల్లూరులో మాజీ సర్పంచ్ అమ్మాజీ, బెల్లం వాండ్లపల్లె లో వెంకట్రామి రెడ్డి,పిల్ల బయారెడ్డి, జల్లావాండ్లపల్లెలో ఉపాధ్యాయుడు రెడ్డెన్న, కదిరివాండ్లపల్లె లో వండాడి సర్పంచ్ ముసల్ రెడ్డి లు ఇచ్చిన విందులకు ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి, దేవనాథరెడ్డి లు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ సిపి నాయకులు బాబు రెడ్డి, రంగారెడ్డి,ఎంపిటిసి శ్యామ్, కురబ కార్పొరేషన్ డైరెక్టర్ రమణ మహేశ్వర రెడ్డి, మండల జె సి ఎస్ కన్వీనర్ చుక్కా అంజనప్ప, శివారెడ్డి, కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మోడల్ పోలింగ్ బూత్ ఏర్పాటు

విశాలాంధ్ర -వీరబల్లి : ఉప్పరపల్లిలో మంగళవారం మోడల్ పోలింగ్ బూత్‌ను ఏర్పాటు చేసి పంచాయతీ సిబ్బందికి ఎంపీడీ వో రామచంద్రారెడ్డి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ పోలింగ్ బూత్‌లో ఎవరెవరు ఎక్కడ ఉండాలి, ఎవరి విధులు ఏంటి అనే అంశం మీద సుదీర్ఘంగా వివరించారు. ప్రతి ఒక్కరూ పోలింగ్ బూత్‌లపై అవగాహన కలిగి ఉండా లని తమ ఓటు హక్కును స్వేచ్ఛగా ఉపయో గించుకోవాలని సూచించారు. ఈ కార్యక్ర మంలో సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

ప్రభుత్వ స్థలాల్లో ఆక్రమణలకు పాల్పడితే కఠిన చర్యలు

విశాలాంధ్ర- పోరుమామిళ్ల రూరల్ : పోరుమామిళ్ల మండలంలో ప్రభుత్వ స్థలాల్లో ఆక్రమణలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని తాహసిల్దార్ శిరీష హెచ్చరించారు. మంగళవారం రంగ సము ద్రం పంచాయతీ పరిధిలోని అగ్నిమాపక కేంద్రం సమీపంలో ఉన్న గ్రామ సర్వే నెంబర్ 1009/ఏ1, ఎ3 ప్రభుత్వ స్థలంలో అలాగే తిరుపతి రెడ్డి కాలనీ సమీపంలో సర్వేనెంబర్ 1008/2ఏ1, 2బి3, ఎసి5 భూమి ప్రభుత్వ స్థలంలో వీఆర్వో ఓబయ్య తాసిల్దార్ ఆదేశాల మేరకు హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేశారు. ఎవరైనా ఈ ప్రభుత్వ భూముల్లో కొనుగోలు, అమ్మకాలు చేయడం చట్ట విరుద్ధమని ఇలాంటి చర్యలకు పాల్పడితే అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.

ముందస్తు ప్రణాళికతో.. వేసవి ఎద్దడిని అధిగమిద్దాం

గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో తాగునీటి కొరత రాకుండా చర్యలు చేపట్టాలి: జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : ముందస్తు చర్యలు చేపట్టి తాగునీటి కొరత, వడదెబ్బ వంటి వేసవి సమస్యలను అధిగమించాలని.. జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ లోని తన చాంబర్ లో "తాగునీటి కొరత, వేసవి వడగాల్పులు, వడదెబ్బ, ముందస్తు జాగ్రత్త చర్యలు" పై.. జేసీ గణేష్ కుమార్, నగర కమీషనర్ ప్రవీణ్ చంద్, అసిస్టెంట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, డీఆర్వో గంగాధర్ గౌడ్ లతో కలిసి.. జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు జిల్లా సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ విజయ్ రామరాజు మాట్లాడుతూ... ఈ ఏడాది ముందస్తుగానే అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతుండడంతో దీనిపై ప్రజలు అత్యంత జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. రెండు నెలల పాటు.. ఇదే పరిస్థితి వుండే అవకాశాలు ఉన్నందున ప్రజలు వడదెబ్బ బారిన పడకుండా తగిన జాగ్రత్తలు తీసుకునేలా అధికారులు అవగాహన కల్పించాలన్నారు. ప్రస్తుతం ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున.. ప్రజలకు తాగునీటి వసతి, ఆరోగ్య సంరక్షణ సహాయ సహకారంతో ముందుకు వచ్చే స్వచ్ఛంద సంస్థలు ఎక్కడా కూడా రాజకీయ పార్టీల ప్రమేయాన్ని అనుమతించ కూడదన్నారు. రాజకీయ నాయకులతో ప్రారంభోత్సవాలు చేయడం, పార్టీ గుర్తులను ఉపయోగించడం కోడ్ ను ఉల్లంఘించినట్లే అన్నారు. అన్ని మండలాల్లో ఎక్కడా కూడా తాగునీటి కొరత లేకుండా ప్రత్యేక దృష్టి సారించాలని పంచాయతీ అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపిడివోలు, ఆర్డబ్ల్యూఎస్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. అందులో భాగంగా విరివిగా చలివేంద్రాలు ఏర్పాటు చేయాలన్నారు.పంచాయతీ కార్యదర్శులు స్థానిక ఏ.ఎన్. ఎం.లతో సమన్వయం చేసుకుని.. వడగాల్పులపై ప్రజలకు అవగాహన కల్పించేలా, అలాగే తగినన్ని ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందుబాటులో ఉంచుకునేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గ్రామీణ ఉపాధి హామీ పనులు జరిగే ప్రాంతంలో షెడ్లు, మంచినీటి సౌకర్యం కల్పించడంతో పాటు తగినన్ని ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని.. డ్వామా అధికారులను ఆదేశించారు. ఐసిడిఎస్ ఆధ్వర్యంలో ఆయా అంగన్వాడీ వేసవి వడగాల్పుల పై సిడిపిఓ, సూపర్వైజర్లు, అంగన్వాడి వర్కర్ల ద్వారా అవగాహన కల్పించాలన్నారు. అంగన్వాడీ కేంద్రాల్లో.. చిన్నపిల్లలు, గర్భిణీల సౌలభ్యం కోసం ముందస్తుగా.. ఓ.ఆర్.ఎస్., సంబంధిత ద్రావకాలను సిద్ధంగా ఉంచాలన్నారు. జిల్లా వ్యాప్తంగా అన్ని పాఠశాలల్లో ఎలాంటి కొరత లేకుండా.. మంచి నీటి వసతి పూర్తిస్థాయిలో కల్పించడంతో పాటు.. విద్యార్థులకు వడగాల్పులు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై విస్తృత అవగాహన కల్పించాలని విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. అటవీ పరిసర ప్రాంతాల్లో.. వన్యప్రాణులు, పశు పక్షాదులకు ఎలాంటి తాగునీటి ఇబ్బందులు కలగకుండా.. అక్కడక్కడా నీటి తొట్టెలు ఏర్పాటు చేసి.. నీరు నిల్వ ఉండేలా చర్యలు చేపట్టాలని.. ఆటవీశాఖాధికారులను ఆదేశించారు. పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో.. వేసవి వైద్యశిబిరాలు ఏర్పాటు చేసి.. పాడి పశువులు, గొర్రెలు, మేకలు, కోళ్ల మొదలైన జీవాలకు వడదెబ్బ తగలకుండా జాగ్రత్త చర్యలతో పాటు.. అన్ని పశు ఆరోగ్య కేంద్రాల వద్ద పశువులకు నీటి తొట్ల ఏర్పాటు చేయాలన్నారు. ఆర్టీసీ బస్టాండ్, రైల్వే స్టేషన్ లలో త్రాగు నీటి వసతితో పాటు.. ప్రథమ చికిత్సకు అవసరమైన ఏర్పాట్లను సిద్ధంగా ఉంచుకునేలా చర్యలు చేపట్టాలని.. రైల్వే, ఆర్టీసీ శాఖల స్టేషన్, జోనల్ మేనేజర్లను కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలోని అన్ని మున్సిపాలిటీల పరిధిలోని.. పబ్లిక్ గ్యాదరింగ్ ప్రదేశాల్లో చలివేం ద్రాలు ఏర్పాటు చేసుకునేలా.. మున్సిపల్ కమీషనర్లు బాధ్యత తీసుకోవాలన్నారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు ఓఆర్ఎస్ ప్యాకెట్ల సరఫరాకు చర్యలు తీసుకోవాలని అన్నారు. 104, 108 మొబైల్ మెడికల్ వాహనాల సేవలను.. వేసవిలో విస్తృతం చేయాలన్నారు. వడదెబ్బ, అతిసారం.. లాంటి సమస్యలపై వైద్య ఆరోగ్య సిబ్బంది, అధికారులు.. వెంటనే స్పందిస్తూ.. తక్షణ సేవాలందించాలన్నారు. వడదెబ్బ కేసుల రికార్డులను ఎప్పటికప్పుడు నమోదు చేస్తూ... ఆ వివరాలను.. జిల్లా కలెక్టర్ కు నివేదించాలన్నారు. జిల్లా వ్యాప్తంగా.. అన్ని మండలాల్లో జనసమూహాలు ఉన్నచోట విరివిగా.. చలివేంద్రాలు ఏర్పాటు చేయాలన్నారు. పరిశ్రమల యాజమా న్యాల సౌజన్యంతో, ఎన్.జి.ఓ.ల భాగస్వామ్యం తో.. విరివిగా చాలివేంద్రాలు ఏర్పా టు చేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పి సీఈఓ సుధాకర్ రెడ్డి, జిల్లా పంచా యతీ అధికారి ప్రభాకర్ రెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.నాగరాజు, ఆర్డబ్ల్యుఎస్ ఎస్.ఈ. వీరన్న, ఇరిగేషన్ అధికారులు, అనుబంధ శాఖల జిల్లా అధికారులు, ఎంపిడివోలు, మున్సిపల్ కమిషనర్లు, తదితరులు పాల్గొన్నారు.

ఒక్క హామీనీ అమలు చేయని సీఎం జగన్: టీడీపీ



విశాలాంధ్ర- కడప కార్పొరేషన్ : జిల్లాలో సిద్ధం కార్యక్రమానికి వస్తున్న ముఖ్య మంత్రి జిల్లాకు ఇచ్చిన ఒక్క హామీ అన్న నెరవేర్చావా అని తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యు లు ఆర్.శ్రీనివాసులు రెడ్డి,కడప నియోజక వర్గ అభ్యర్థి మాధవి రెడ్డిలు అన్నారు. మంగళవారం ఆయన నివాసం లో ఏర్పాటుచేసిన విలేకరుల సమా వేశంలో వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఎన్నికల ముం దు కడప జిల్లాకు ఇచ్చిన హామీలు కడప ఉక్కు ఫ్యాక్టరీ,ప్రొద్దుటూరు పాల ఫ్యాక్టరీ,నందలూరు ఆల్విన్ ఫ్యాక్టరీ, కడప షుగర్ ఫ్యాక్టరీలు అభివృద్ధిలోకి తీసుకొని వస్తానని చెప్పిన జిల్లా ముఖ్యమంత్రి జగన్ ప్రజలకు ఇచ్చిన ఒక్క హామీ కూడా నెరవేర్చకుండా సిద్ధం కార్యక్రమాన్ని చేయడం బాధాకరమన్నారు. కడప బెంగళూరు రైల్వే లైను అర్థాంతరంగా ఆపివేయడం మీరు ఇచ్చిన లెటర్ వల్ల ఆగిపోయింది అన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఐటి సెజ్ కోసం స్థలాన్ని కేటాయిస్తే శిరిడి సాయి వాళ్లకు అప్పనంగా కట్టబెట్టారని అన్నారు. కడపలో 2400 కోట్లతో అభివృద్ధి చేశామని చెప్పుకునే వైసిపి నాయకులు నగర ప్రజలకు త్రాగడానికి నీళ్లు ఇవ్వలేని దుస్థితికి వచ్చారని అన్నారు. సిద్ధం కార్యక్రమానికి చేస్తున్న అంత హుషారు నీళ్లపై పెడితే ప్రజలకు నీళ్లు ఇవ్వచ్చని అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా హడావిడి చేసి నగర కూడళ్లను అభివృద్ధి పేరుతో ప్రజలకు ఇబ్బందులు చేస్తున్నారని అన్నారు. జిల్లా ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా సిద్ధం కార్యక్రమం సభలు జరుపుకోవడం సిగ్గుచేటని అన్నారు.

మిట్స్‌లో కెరియర్ డెవలప్మెంట్ ఇంట్రక్షన్

విశాలాంధ్ర- మదనపల్లి: మదనపల్లె ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ సైన్స్, మదనపల్లె నందు మెకానికల్ ఇంజనీరింగ్ విభాగము కెరీర్ డెవలప్మెంట్ ఇంటరాక్షన్ ప్రోగ్రామ్ ను ఏర్పాటు చేసినారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డాక్టర్ ఎస్.ఎస్. రెడ్డి, సైంటిస్ట్, డి.ఆర్.డి.ఓ బెంగళూరు మరియు కళాశాల పూర్వ విద్యార్థి పాల్గొన్నారు. విద్యార్థులు కు గేట్ ఎక్సామ్ ఎంతో ప్రాముఖ్యత కలిగివుందని, ప్రతి ఒక్క విద్యార్థి గేట్ ఎక్సామ్ కు ప్రిపేర్ అయి మంచి స్కోర్ సాధించాలని ఆయన అన్నారు. గేట్ పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించిన తర్వాత, మీరు దేశంలోని అగ్రశ్రేణి సంస్థల్లో ప్రవేశం పొందడమే కాకుండా దేశంలోని అగ్రశ్రేణి కంపెనీలలో నేరుగా ఉద్యోగాలు పొందవచ్చు అని అన్నారు. గ్రాడ్యుయేట్ ఆప్టిట్యూడ్ టెస్ట్ ఇన్ ఇంజనీరింగ్ (గేట్) స్కోర్ సహాయంతో ప్రతిష్టాత్మక ఐఐఎస్సీ, ఐఐటీ, నిట్‌లు వంటి సంస్థల్లో ఎంటెక్/ఎంటెక్, ఇంటిగ్రేటెడ్ పీహెచ్డీ కోర్సుల్లో ప్రవేశించొచ్చు అని అన్నారు. బార్క్, భెల్, ఐవోసీఎల్, ఎన్‌టీపీసీ, పీసీఐఎల్, సెయిల్, గెయిల్, ఓఎన్‌జీసీ వంటి విభాగాల్లో గేట్ స్కోర్ ఆధారంగా ఉద్యోగావకాశాలు పొందవచ్చని, గేట్‌లో అర్హత సాధించిన అభ్యర్థులు (ఇంజనీరింగ్ విభాగాల్లో) సీఎస్ఐఆర్ పరిధిలోని లాబొరేటరీల్లో జూనియర్ రీసెర్చ్ ఫెలోషిప్‌లకు అర్హులు అని కూడా అన్నారు. కార్యక్రమం లో ప్రిన్సిపాల్ డాక్టర్ సి. యువరాజ్, మెకానికల్ విభాగాధిపతి డాక్టర్ భాస్కరన్, అల్యూమిని కో-ఆర్డినేటర్ కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఇక మేమంతా సిద్ధం

నేడు ఇడుపులపాయ నుంచి బస్సు యాత్ర -ఏర్పాట్లు పూర్తిచేసిన వైసీపీ శ్రేణులు

విశాలాంధ్ర-వేంపల్లె: సార్వత్రిక ఎన్నికల సందర్భంగా ముఖ్యమంత్రి జగన్ ఆధ్వర్యంలో నిర్వహించే మేమంతా సిద్ధం కార్యక్రమానికి వైసీపీ శ్రేణులు సర్వం సిద్ధం చేశారు. వైఎస్ఆర్ జిల్లా వేంపల్లి మండలం ఇడుపులపాయ నుంచి బుధవారం జగన్ బస్సు యాత్ర ప్రారంభించనున్నారు. సీఎం జగన్ బుధవారం తాడేపల్లి నుంచి మధ్యాహ్నం 11 గంటల ప్రాంతంలో ఇడుపులపాయ చేరుకుంటారు. అక్కడ దివంగత నేత వైయస్సార్ విగ్రహానికి నివాళులర్పించిన అనంతరం బస్సు యాత్ర చేపడతారు. ఇడుపులపాయ నుంచి వేంపల్లి, వీరపునాయుని పల్లి, ఎర్రగుంట్ల మీదుగా ప్రొద్దుటూరు చేరుకుంటారు. అక్కడ సాయంత్రం బహిరంగ సభలో పాల్గొని ప్రజల ఉద్దేశించి ప్రసంగిస్తారు. ఆ తరువాత నంద్యాలలో రాత్రికి బసచేస్తారు. కాగా ప్రతిరోజు ఉదయము వైసిపి శ్రేణులతో సమావేశమై సలహాలు సూచనలు తీసు కుంటారు. సిద్ధం సభలు నిర్వహించిన నాలుగు పార్లమెం టు నియోజకవర్గాలు మిగిలిన 21 పార్లమెంటు నియోజకవర్గాల్లో జగన్ బస్సు యాత్ర చేపట్టనున్నారు. ఆయా సభలలో వైసీపీ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు తదితర విషయాలను ప్రజలకు వివరిస్తారని వైసీపీ శ్రేణులు వెల్లడించాయి. వైఎస్సార్ జిల్లా వేంపల్లె మండలం ఇడుపులపాయ నుంచి ప్రారంభమైన బస్సు యాత్ర శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురంలో ముగుస్తుందని వైసీపీ నాయకులు వెల్లడించారు. ఈ బస్సు యాత్రను విజయవంతం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు.

అత్యవసర సమయంలో రక్తదానం

విశాలాంధ్ర-వేంపల్లె: వేంపల్లెలో ప్రతాప్ అను దాత అత్యవసర సమయంలో రక్తదా నం చేశారు. వేంపల్లె ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న పేషెంటుకు రక్తం అవసరమైంది. ఈ క్రమంలో ప్రతాప్ రక్తదానం చేసేందుకు ముందుకు వచ్చి ఆ మేరకు రక్తదానం చేశారు. కాగా రోజు రోజుకు రక్త అవస రాలు ఎక్కువవుతున్నా యి. ఎంతో మంది గర్భిణీలు, తల సేమియా చిన్నారులు, ప్రమాదంలో గాయ పడిన క్షతగాత్రులు రక్తదానం కోసం ఎదురుచూస్తున్నారు. ఇలాంటి సమయంలో ప్రతాప్‌ను స్ఫూర్తిగా తీసుకుని మరింత మంది యువకులు రక్తదానం చేసేందుకు ముందుకు రావాలని పలువురు కోరారు. .

ప్రజాగళం బహిరంగ సభకు సర్వం సిద్ధం

- టిడిపి అధినేత చంద్రబాబుకు అపూర్వ స్వాగతం పలుకుదాం
- జయప్రదం చేయాలని షాజహాన్ బాషా శ్రేణులకు పిలుపు

విశాలాంధ్ర-మదనపల్లి : నేడు మదనపల్లి పట్టణంలోని బెంగళూరు బస్టాండులో నిర్వహించనున్న ప్రజాగళం భారీ బహిరంగ సభకు సర్వం సిద్ధమైనట్లు మదనపల్లి నియోజకవర్గం ఉమ్మడి పార్టీల అభ్యర్థి షాజహాన్ బాషా పేర్కొన్నారు.మంగళవారం తమ నివాసం వద్ద మూడు మండలాలు,పట్టణానికి సంబంధించిన తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు.ఈ సంద ర్భంగా షాజహాన్ బాషా మాట్లాడుతూ ప్రజా గళం భారీ బహిరంగ సభకు టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు హాజరవుతున్నారని ఆయనకు అపూర్వ స్వాగతం పలుకు దామని పిలుపునిచ్చారు.మదనపల్లెకు బుధవారం సాయంత్రం 6 గంటలకు చేరుకుంటారని,6.45 గంటలకు బహిరంగ సభ ప్రారంభమవుతుం దన్నారు.ఈ పర్యటన మనందరికీ ఎంతో కీలకమని మదనపల్లె, నిమ్మనపల్లి, రామసముద్రం మూడు మండలాల నుండి పార్టీ నాయకు లు, కార్యకర్తలు,ప్రజలు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయ వంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షులు శ్రీరామ్ చినబాబు, టిడిపి రాష్ట్ర మైనార్టీ సెల్ ఉపాధ్యక్షుడు ఎస్ ఏ మస్తాన్ ,టిడిపి రాజంపేట పార్లమెంట్ అధికార ప్రతినిధి ఆర్ జే వెంకటేష్,సీనియర్ నాయకులు నాదెళ్ల విద్యాసాగర్, రామిశెట్టి నీలకంఠ,జీవి నాయుడు, పట్టణ అధ్యక్షుడు జోళపాలెం భవానీ ప్రసాద్,నాగూర్ వలి,షంషీర్,బీదం గురునాథ్ యాదవ్, పులకుంట్ల హరి,రాగినేని రఘుపతి, కాపు సంఘం జిల్లా నాయకుడు గిరీష్, సంషీర్,విజయమ్మ తదితరులు పాల్గొన్నారు.

టీడీపీలో చేరిక...

విశాలాంధ్ర-లింగాల: లింగాల మం డలం కామసముద్రం గ్రామానికి చెందిన తమటం సూర్యనారాయణరెడ్డి టీడీపీలో చేరారు. ఆ మేరకు లింగాల టీడీపీ మం డల కన్వీనరు విశ్వనాథరెడ్డి ఆధ్వర్యంలో చేరిన సూర్యనారాయణ రెడ్డిని పులివెందుల టీడీపీ కార్యాల యంలో అసెంబ్లీ ఇన్‌చార్జి బిటెక్ రవి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. లింగాల మండల నుంచి టీడీపీలోకి మరింత మంది వస్తారని బిటెక్ రవి ఈ సందర్భంగా వెల్లడించారు.

29వ వార్డులో ఎమ్మెల్యే ఇంటింటా ఎన్నికల ప్రచారం

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: మున్సిపల్ పరిధిలోని 29వ వార్డులో ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాద్ రెడ్డి, సతీమణి రాచమల్లు రమాదేవి, యువ నాయకులు రాచమల్లు రాఘవేంద్రారెడ్డిలు మంగళవారం శేగిరెడ్డి గంగిరెడ్డి నాయకత్వంతో స్థానిక కౌన్సిలర్ మోతుకూరు జయలక్ష్మి, మోతుకూరు బాలకృష్ణ ఆధ్వర్యంలో ఇంటింటా ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సంధర్బంగా వైసీపీ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు, నియోజకవర్గ అభివృద్ధిని ప్రజలకు వివరిస్తూ ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని అఖండ మెజార్టీతో గెలిపించాలని ఆయన అభ్యర్థించారు. ఈ సంధర్బంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ తన ప్రశ్నలకు మాజీ ఎమ్మెల్యే వరదరాజుల నుండి సమాధానం రావడం లేదని, ఈ నియోజకవర్గ ప్రజలు తనకు రెండు సార్లు ఎమ్మెల్యేగా అవకాశం కల్పించారని తాము అధికారంలోకి వచ్చిన 2019-2024 మధ్య కాలంలో కరోనాలో రెండు సంవత్సరాలు పోయాయని, మిగిలిన మూడు సంవత్సరాల కాలంలో కాల్వల ఆధునీకరణ, త్రాగునీటి సమస్య, డ్రైనేజ్, రోడ్లు, పాఠశాలలను మన బడి నాడు నేడు ద్వారా అభివృద్ధి చేశామని అన్నారు. 24వేల మంది పేదల సొంతింటి కలను ఇళ్లు నిర్మించి ఇచ్చామని ఇటువంటివి చేసిన అభివృద్ధి కార్యక్రమాలను చెప్పి ప్రజలను ఓటు అభ్యర్థిస్తున్నానని పేర్కొన్నారు. 2014-2019లో తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉండి నియోజకవర్గ ఇంచార్జ్ వరదరాజుల రెడ్డి ఏం అభివృద్ధి చేశారో ప్రజలకు వివరించాలని సూటిగా ప్రశ్నించారు. 2019 నుండి 2023 వరకు వరదకు ప్రజలకు ఎలాంటి సత్సంబంధాలు లేవని, కరోనా వచ్చిన సంధర్భంగా ప్రజలలో కనిపించలేదని అన్నారు. ప్రజలకు అన్ని రకాలలో తాను అండగా నిలిచానని ప్రజలు అన్ని గమనించి స్పష్టమైన తీర్పు ఇస్తారని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శేగిరెడ్డి గంగాధర్ రెడ్డి, కోనేటి రామసుబ్బయ్య, గుద్దేటి భార్గవ్, శ్రీనివాసులుతో పాటు వైకాపా నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

టిడిపి హయాంలో వరదరాజుల రెడ్డి చేసిన అభివృద్ధిశూన్యం

మున్సిపల్ వైస్ చైర్మెన్ బంగారు రెడ్డి

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: 2014-19లో రాష్ట్రంలో తెలుగు దేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ప్రొద్దుటూరు టీడీపీ ఇంచార్జ్‌గా ఉన్న నంద్యాల వరదరాజుల రెడ్డి ఎలాంటి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టలేదని మున్సిపల్ వైస్‌చైర్మెన్ బంగారురెడ్డి పేర్కొన్నారు. మంగళవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో బంగారు రెడ్డి మాట్లాడుతూ తమ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పాలనలో ప్రొద్దుటూరు అభివృద్ధిపై మాట్లాడుతున్న వరదరాజుల రెడ్డి చంద్రబాబు పాలనలో చేసిందేంటని సూటిగా ప్రశ్నించారు. తమ ప్రభుత్వంలో రూ.53కోట్లతో మార్కెట్ నిర్మిస్తున్నామని ఇందులో అవినీతి జరిగిందని పెద్దాయన మాట్లాడటం సరైంది కాదని, డిజైన్‌ను బట్టి అంచనా వేస్తారని అన్నారు. కాంగ్రేస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు దివంగత ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు వరదరాజుల రెడ్డి ఎమ్మెల్యేగా ఉన్నారని అప్పుడు కొంత వరకు అభివృద్ధి పనులు చేపట్టారని పేర్కొన్నారు. పట్టణంలోని శివాలయం, కోనేటికాల్వవీధి, విజయ్‌కుమార్ సర్కిల్ వద్ద రూములు వేశామని వాటి ద్వారా మున్సిపాలిటీకి ఆదాయం వస్తుందని అన్నారు. కుందూ పెన్నా కాలువను వరదరాజుల రెడ్డి ఎందుకు పూర్తి చేయలేదో వివరించాలని డిమాండ్ చేశారు.

మోదీ కబంధహస్తాల నుంచి..

ప్రజాస్వామ్యాన్ని కాపాడుకుందాం

సిపిఐ అన్నమయ్య జిల్లా కార్యదర్శి పిఎల్ నరసింహులు

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : మోదీ కబంధహస్తాల నుంచి ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాలని, రాష్ట్ర హక్కులను రక్షించుకుని ప్రత్యేక హోదా, విభజన హామీలను సాధించుకుందామని సిపిఐ అన్నమయ్య జిల్లా కార్యదర్శి పిఎల్ నరసింహులు పిలుపునిచ్చారు. సోమవారం సిపిఐ పార్టీ ప్రధాన కార్యాలయంలో నియోజకవర్గ కార్యదర్శి జ్యోతి చిన్నయ్య అధ్యక్షతన జరిగిన జనరల్ బాడీ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోకపోతే భవిష్యత్తులో ఇబ్బందులు ఎదుర్కొనాల్సి ఉంటుందన్నారు. బిజెపి ప్రభుత్వం గ్రాఫ్ రోజురోజుకూ తగ్గిపో తున్న నేపథ్యంలోనే ఆంధ్రప్రదేశ్ లో చంద్రబాబు తో పొత్తులు పెట్టుకోవడానికి మోదీ దిగజారిపోయారన్నారు. రాష్ట్ర హక్కులు కాపాడుకోవాలంటే బిజెపి ని ఓడించాలన్నారు.రాష్ట్ర ప్రజల భాగోగులను పట్టించుకోకుండా స్వార్థ ప్రయోజనాలకోసం చంద్రబాబు, పవన్ కళ్యాణ్, వైఎస్ జగన్ మోహన్ రెడ్డి మోదీకి సరెండర్ అయ్యారని విమర్శించారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదా, విభజన హామీలు, విశాఖ రైల్వే జోన్, కడప స్టీల్ ప్లాంట్, పోలవరం ఏదీ ఇవ్వకుండా మోసం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తప్పుడు బూటకపు వాగ్దానాలు చేసిన బిజెపి తో ప్రజలు విసిగి వేసారిపోయారన్నారు. గ్రామ శాఖల నుండి పార్టీ కార్యకర్తలు, నాయకులు పార్టీ ఆదేశాలను అనుసరించి పనిచేయాలని సూచించారు.బిజెపి తో పొత్తులు పెట్టుకున్న టిడిపి, బిజెపి, జనసేన పార్టీలను చిత్తు చిత్తుగా ఓడించి ఇండియా కూటమిని గెలిపించుకుందామని పిలుపు నిచ్చారు.ఇండియా కూటమి అధికారంలోకి వస్తేనే రాష్ట్రానికి న్యాయం జరుగుతుందని రాజధాని అమరావతి అవుతుందన్నారు.రాష్ట్ర అభివృద్ధి కోసం రాజకీయాలకు అతీతంగా పోరాడినప్పుడే రాష్ట్రానికి న్యాయం జరుగుతుం దన్నారు. పేద, బడుగు బలహీన వర్గాల గ్రామాలపై దృష్టి పెట్టాలని ఆదేశించారు.కడప జిల్లా ఒంటిమిట్ట మండలం కొత్త మాధవరంలో చేనేత కుటుంబం ఆత్మహత్యకు కారకులైన రెవిన్యూ అధికారులను,వైసిపి నేతలపై క్రిమినల్ కేసులు నమోదు చేసి నిందితులను కఠినంగా శిక్షించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మోదీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది మొదలు భూములు,వ్యవసాయ రంగాన్ని కార్పోరేట్ శక్తులకు అప్పజెప్పుతున్నాడని విమర్శించారు. 13 లక్షల కోట్ల రూపాయలు కార్పోరేట్ పెద్దలకు దోచిపెట్టాడని విమర్శించారు.మహిళలు బయటకు రాకుండా ఇంట్లోనే ఉండి వంటలు చేసుకుని మనుధర్మ చట్టాన్ని

అడ్డుకోవాలన్నారు. మూడు వ్యవసాయ నల్ల చట్టాలను తీసుకొచ్చి రైతాంగాన్ని నాశనం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. భూ హక్కు యాజమాన్య చట్టం -2023 ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సారి జరగబోయే సార్వత్రిక ఎన్నికలు సిపిఐ పార్టీకి ప్రతిష్టాత్మకం అన్నారు. ప్రస్తుత రాజకీయ సమీకరణాల గురించి పార్టీ కార్యకర్తలలో చైతన్యం తీసుకువచ్చారు. ఈ సమావేశంలో సిపిఐ అన్నమయ్య జిల్లా సహాయ కార్యదర్శి పి మహేష్,రైతు సంఘం నాయకులు దేవర, ఏఐటియుసి ఏరియా కార్యదర్శి మాదరాజు గంగాధర్, సిపిఐ మండల కార్యదర్శులు దార్ల రాజశేఖర్, కేశం ప్రసాద్, రాజబోయిన సెల్వం కుమార్, గానుగపెంట ఆదినారాయణ, నాగమ్మ, డిహెచ్ పిఎస్ నాయకులు మోడి శివయ్య, దార్ల నాగేశ్వరరావు, మహిళా సమాఖ్య నాయకురాలు కృష్ణవేణి, కార్యకర్తలు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

శవ రాజకీయాలను టీడీపీ మానుకోవాలి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : తెలుగుదేశం పార్టీ శవ రాజకీయాలు మానుకోవాలని కడప మేయర్ పార్లమెంటరీ అధ్యక్షులు సురేష్‌బాబు అన్నారు. మంగళవారం ఆయన అపూర్వ కళ్యాణ మండపంలో మీడియాతో మాట్లాడుతూ మాధవరంలో చేనేత కుటుంబం ఆత్మహత్య అప్పుల బాధతోనే అన్నారు. చనిపోయిన వ్యక్తి సూసైడ్ నోట్‌లో వైసిపి పార్టీ వారు చేసినట్టు ఎక్కడ రాయలేదన్నారు. కావాలని తెలుగుదేశం పార్టీ శవ రాజకీయం చేస్తుంది అని అన్నారు. వైసిపి ప్రభుత్వంలో మా నాయకులు జగన్మోహన్ రెడ్డి బీసీలకు సముచిత స్థానం కల్పించాలని అన్నారు. 2014లో టీడీపీ అధికారంలో ఉన్నప్పుడు ఆగ్జెన్ ఎక్కించారని తెలిపారు. రెవిన్యూ అధికారుల వల్ల నష్టం జరిగితే ప్రభుత్వానికి రుద్దడం దారుణం అన్నారు. టీడీపీ హయాంలోనే శ్రావణి పేరుతో పేరు మార్చారని తెలిపారు. ఈ మీడియా సమావేశంలో సోషల్ వెల్ఫేర్ బోర్డ్ చైర్మన్ పులి సునీల్ కుమార్, తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు మెంబర్ యానాదయ్య, మురళి, శివ నారాయణ, సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కడప జిల్లాలో కాంగ్రెస్‌కు మళ్లీ మంచిరోజులు

షర్మిలారెడ్డి రాకతో బలపడుతున్న హస్తం- కీలక నేతగా వ్యవహరిస్తున్న తులసిరెడ్డి

విశాలాంధ్ర-పులివెందుల: కడప జిల్లాలో కాంగ్రెస్‌కు మళ్లీ మంచిరోజులు వస్తున్నాయా.. హస్తం బలపడుతోందా.. అంటే అవుననంటున్నారు జిల్లా వాసులు. వైఎస్ షర్మిలారెడ్డి రాకతో రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్‌పార్టీ పుంజుకుంటోందని ఆ పార్టీ శ్రేణులు చెబుతున్నారు. రానున్న ఎన్నికల నేపథ్యంలో ఉమ్మడి కడప జిల్లా వ్యాప్తంగా పీసీసీ మీడియా చైర్మన్ తులసిరెడ్డి కీలకనేతగా వ్యవహరిస్తున్నారు సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్‌పార్టీకి పూర్వపు వైభవం తీసుకొచ్చేందుకు ఆ పార్టీ శ్రేణులు శ్రమిస్తున్నారు. పీసీసీ చీఫ్‌గా షర్మిలారెడ్డి ఎంట్రీ ఇచ్చినప్పటి నుంచి ప్రభుత్వ పనితీరుపై విమర్శలను ఎక్కుపెట్టారు. తండ్రి వైఎస్ రాజ శేఖర్‌రెడ్డి పాలన తీసుకువస్తామంటూ ప్రసంగాలల్లో షర్మిలారెడ్డి వివరిస్తున్నారు. అంతేకాదు రాష్ట్ర విభజన సందర్భంగా అప్పటి యుపిఎ ప్రభుత్వం రూపొం దించిన విభజన అంశాలను కూడా నెరవేరుస్తామంటూ షర్మిలారెడ్డి చెప్పుకొస్తున్నారు. వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ప్రభుత్వ హయాంలో ఉచిత విద్యుత్, ఫీజురీఎంబర్స్‌మెంటు, రాజీవ్ ఆరోగ్యశ్రీతో పాటు విద్యుత్, ఆర్టీసీ చార్జీలు పెంచకపోవడం కాంగ్రెస్ పాలన పారదర్శకతకు నిలువెత్తు నిదర్శనంగా నిలుస్తున్నాయి. ఈ ఉచితాలు కంటే ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేకహోదా, పోలవరం నిర్మాణ బాధ్యత వంటి అంశాల వైపే ప్రజలు మొగ్గుచూపుతున్నారు. విభజన అనంతరం టీడీపీ, ఇప్పుడు వైసీపీ రెండు ప్రభుత్వాలు విభజన అంశాలలో కదలిక తీసుకురాలేదని సామాజిక విశ్లేషకులు భావిస్తున్నారు. ఆంధ్రప్రదేశ్‌కు ఎంతో ప్రయోజనం చేకూర్చే విభజన అంశాలను తీసుకురావడం కాంగ్రెస్‌తోనే సాధ్యమంటూ తులసిడ్డి వంటి అగ్రశ్రేణి నాయకులు





చెబుతున్నారు. విభజన అధికారం చేపట్టిన టీడీపీ, వైసీపీ రెండు ప్రభుత్వాలు విభజన అంశాలపై మొగ్గుచూపకపోవడం, పైగా ప్రత్యేకహోదా ముగిసిన అధ్యాయమని బిజెపి ప్రభుత్వం తేల్చిచెప్పడం రాష్ట్ర ప్రజలను ఆవేదనకు గురిచేస్తోంది. ఇవన్నీ చూస్తున్న ప్రజలు సుదీర్ఘకాలం పాటు పాలన సాగించిన కాంగ్రెస్‌పార్టీకి మరోసారి అధికారం ఇవ్వాలనే ఆలోచనో ప్రజలు యోచిస్తున్నట్లు ఆ పార్టీ శ్రేణులు చెబుతున్నారు. ఇలాంటి స్థితిలో కాంగ్రెస్‌లోకి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి బిడ్డ షర్మిల ప్రవేశించడం రాజకీయ ప్రాధాన్యత సంతరించుకుంది. ఎన్నికల నగారా మోగిన నేపథ్యంలో టీడీపీ బిజెపి, జనసేన కూటమి, వైసీపీ పార్టీలు ప్రచారం హోరెత్తిస్తున్నాయి. ఇలాంటి పరిణామాల నేపథ్యంలో షర్మిలారెడ్డి కాంగ్రెస్‌పార్టీకి దిక్సూచి నిలుస్తోంది. టీడీపీ, వైసీపీ నాయకుల ప్రసంగాలకు దీటుగా షర్మిలారెడ్డి జవాబిస్తున్నారు. షర్మిలకు తోడుగా తులసిరెడ్డి వంటి నాయకులు ఐదు గ్యారెంటీలను ప్రామాణికంగా ముందుకు తీసుకెళ్తున్నారు. రూ.3లక్షల వరకు రైతు రుణమాఫీ, రూ.500లకే వంట గ్యాస్ సిలెండరు, ప్రతి పేదకుటుంబానికి నెలకు రూ.6వేల చొప్పున ఆర్థికసాయం అందించడంతో పాటు ప్రత్యేకహోదా, పోలవరం ప్రాజెక్టుకు జాతీయహోదా, కడపకు ఉక్కుపరిశ్రమ మరిన్ని అంశాలకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు కాంగ్రెస్ నాయకులు వెల్లడించారు. మొత్తంమీద రాష్ట్ర రాజకీయాల్లో అనూహ్య మార్పులు చోటుచేసుకున్న పరిణామ నేపథ్యంలో షర్మిలారెడ్డి ప్రవేశంతో చేజారిన హస్తం మళ్లీ చేరవుతున్నట్లు పలువురు వ్యాఖ్యానిస్తున్నారు.

జంగాలపల్లెలో బాబుషూరిటీ భవిష్యత్‌కు గ్యారెంటీ

విశాలాంధ్ర-జమ్మలమడుగు : పెద్దముడియం మండలం జంగాలపల్లె గ్రామంలో బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించిన జమ్మల మడుగు తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి భూపేష్ సుబ్బరామిరెడ్డి తల్లి సర స్వతమ్మ, భార్య జ్యోతమ్మ, చెల్లెలు ప్రశాంతమ్మ. ఈ సందర్బంగా సరస్వతమ్మ మాట్లాడుతూ మహానాడులో సూపర్ సిక్స్ పేరుతో మినీ మేనిఫెస్టో విడుదల చేశారన్నారు. మహిళల కోసం మంచి పథకాలు పొందుపరిచారన్నారు. ఇందులో భాగంగా ఆడబిడ్డ నిధి కింద 18 ఏళ్లు పైబడిన మహిళలకు నెలకు 1500 చొప్పున సంవత్సరానికి 18 వేల రూపాయలు, తల్లికి వందనం పథకం కింద పిల్లలను స్కూలుకు పంపే ప్రతి తల్లికి ఒక్కొక్కరికి 15000 చొప్పున ఎంతమందిని బడికి పంపిస్తే అంతమందికి వర్తింపజేసేలా, మహి ళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఏడాది 3 గ్యాస్ సిలిండర్లు, ఇంటింటికి సురక్షిత మంచినీరు ఇలాంటి పథకాలు ప్రజలకు అందుబాటులోకి ఇచ్చి వారిని పూర్ టు రిచ్ అయ్యేలా పథకాలను ప్రవేశపెట్టారన్నారు. ఎసిసి సిమెంట్ ఫ్యాక్టరీ నిర్మిస్తామని చెప్పి యువతను మోసం చేశారన్నారు.రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో చంద్రబాబు నాయుడుని ముఖ్య మంత్రిగా చేసుకుంటేనే రాష్ట్రం అభివృద్ధి పథంలో పయనిస్తుందని అలాగే జమ్మల మడుగు అభివృద్ధి చెందాలంటే సైకిల్ గుర్తుపై ఓటు వేసి భూపేష్ రెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. ఈ ఈ కార్యక్రమంలో బీబీ, లక్ష్మీదేవి, వరాలు, మాబ్బీ, బాబు చాన్, మాబ్బీ, మగ్గం మస్తానీ, బ్రహ్మానందరెడ్డి, షరీఫ్, వెంకటేశ్వర రెడ్డి, మధుసూదన్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, ఇస్మాయిల్, బ్రహ్మానందరెడ్డి, గోపాల్ రెడ్డి, శివారెడ్డి, బాలనాగిరెడ్డి, మహేశ్వరరెడ్డి, వెంగళరెడ్డి, బాలిరెడ్డి, రమణయ్య, మాబువల్లి, చిన్న భాష, మా భాష, నన్నే, సామియా, నారపు రెడ్డి, మలికిరెడ్డి రామసుబ్బారెడ్డి, మాబు పీరా. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు, పాల్గొన్నారు.

టిడిపి అభ్యర్థులను గెలిపించాలి :పొలిట్ బ్యూరో సభ్యులు శ్రీనివాసరెడ్డి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : జనసేన, టిడిపి, బిజెపి అభ్యర్థులను గెలిపించాలని టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు శ్రీనివాసరెడ్డి పిలుపు నిచ్చారు. మంగళవారం నగరం లోని కింగ్స్ ప్యాలెస్ ఫంక్షన్ హాల్ లో జనసైనికుల ఆత్మీయ సమావేశం రాయలసీమ ఎన్నికల కార్యక్రమాల కమిటీ కో కన్వీనర్ పంద్రా రంజిత్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. జనసేన కార్యకర్తలతో మూడు తీర్మానాలు చేయించారు. పవన్ కళ్యాణ్ పిలుపుమేరకు జనసేన పార్టీ ఓట్లు అన్ని జనసేన, టిడిపి, బిజెపి, బలపరిచిన ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి మాధవికి వేసే విధంగా ప్రతి ఒక్క జన సైనికుడు కృషి చేయాలని ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో వైసిపి అరాచక పాలనకు చరమ గీతం పాడాలని మూడు పార్టీలు కలిశాయన్నారు. 2014 లో జనసేన, టిడిపి పొత్తు ఉండేదని అప్పుడు కూడా రంజిత్ చాలా కష్టపడి పనిచేశారని చెప్పారు. మాధవి రెడ్డి గెలుపుకు ప్రతి జనసేన కార్యకర్త ఇంటింటికి వెళ్లి కష్టపడి పనిచేయాలన్నారు. సమావేశంలో టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి హరిప్రసాద్, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి సుబ్బారెడ్డి, బిజెవైఎం జిల్లా అధ్యక్షులు బొమ్మన విజయ్, జనసేన నాయకులు తుంగ రమణ, అబ్బన్న గారి రాజగోపాల్, సాయి కృష్ణ ఆచారి, రాజశేఖర్, బాలు నాయక్, కుమార్ నాయక్, మనీ, సాయి స్వరూప్, సిద్ధార్థ, తోట సుమన్, లోకేష్, సద్దాం, రామకృష్ణ, దేవకుమార్, వంశీకృష్ణ, టిడిపి నాయకులు బండి బాబు, బిజెపి నాయకులు ప్రభృతి పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో పదవ తరగతి విద్యార్థులకు గాయాలు



విశాలాంధ్ర - రైల్వేకోడూరు మండల కేంద్రంలోని ప్రభుత్వ హైస్కూల్ లో మంగళవారం లక్ష్మిగారిపల్లి అరుం ధతివాడకు, పెద్దపాడు తురకపల్లికి చెందిన 10 తరగతి విద్యార్థులు యశ్వంత్, సాహిల్ మోటర్ బైక్ మీద వెలుతున్న సమయంలో మోటర్ బైక్,అదుపుతప్పి ఆర్టీసీ బస్సు ఢీ కొని ఇద్దరు విద్యార్థులు గాయాలకు గురయ్యారు. రోడ్డు ప్రమాద సమాచారం అందుకున్న వెంటనే కోడూరు అంబులెన్స్ హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకుని గాయాలకు గురైన విద్యార్థి యశ్వంత్‌ను స్థానిక ప్రభుత్వ వైద్యశాలకు తరలించి డాక్టర్ బ్రహ్మకుమారి ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది ప్రథమ చికిత్స అందించారు.మరో విద్యార్థిని మరో అంబులెన్స్ లో తరలించారు. ఒక విద్యార్థి ఆరోగ్య పరిస్థితి ఆందోళనకరంగా ఉండటంతో మెరుగైన వైద్యం కోసం తిరుపతికి తరలించారు.

చంద్రబాబుతోనే రాష్ట్ర అభివృద్ధి : షాజహాన్ భాష

విశాలాంధ్ర-రామసముద్రం :తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తోనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి అని మదనపల్లి నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యేఅభ్యర్థి షాజహాన్ భాష తెలిపారు మంగళవారం ఆయన రామసముద్రం మండలంలో పర్యటించారు రాష్ట్ర తెలుగు యువత అధ్యక్షుడు శ్రీరామ్ చిన్నబాబు తో కలిసి విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటికే రాష్ట్రం అప్పుల పాలై అధోగతిపాలైందని తీవ్రస్థాయిలో మండిపడ్డారు వైకాపాలనలో రాష్ట్రం 20 సంవత్సరాలు వెనక్కి వెళ్లిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు ప్రజలు అన్ని రంగాలలోనూ ప్రభుత్వ ఆర్థిక అసమానతలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు సహజ వనరులను పూర్తిగా దోచేసి వేల కోట్ల రూపాయలు దోచుకున్నారని దుయ్యబట్టారు మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బుధవారం సాయంత్రం 6 గంటలకు మదనపల్లిలో బహిరంగ సభలో పాల్గొంటారని తెలుగుదేశం పార్టీ శ్రేణులు ప్రజలు పెద్ద ఎత్తున తరలిరావాలని కోరారు ప్రస్తుత ఎన్నికల్లో ప్రజలు ఓటు రూపంలో అధికార పార్టీకి బుద్ధి చెప్పాలని విజ్ఞప్తి చేశారు అభివృద్ధి ఆంధ్ర ప్రదేశ్ తెలుగుదేశం పార్టీకే సాధ్యమని చెప్పారు చెంబకూరు గట్టు వెంకటరమణ స్వామి నర్సాపురం ముక్కంటి శ్వర్ స్వామి తిరుణాలలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు గొని వారి విజయకుమార్ గౌడ్ మాజీ మండల పార్టీ అధ్యక్షుడు కృష్ణంరాజు యాదవ్ మాజీ జెడ్పిటిసి లు శివ శంకర్ ముని వెంకటస్వామి గొని వారి ప్రదీప్ రెడ్డి మట్లవారిపల్లి కృష్ణమూర్తి రమేష్ రెడ్డి శ్రీనివాస్ నాయుడు శివారెడ్డి డాక్టర్ శివ తతలు పాల్గొన్నారు

చేనేత కుటుంబం 'ఆత్మహత్య'పై సమగ్ర విచారణ

సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు యం సాంబశివ డిమాండ్

విశాలాంధ్ర-పీలేరు: మాధవరం చేనేత కుటుంబానికి చెందిన పాల సుబ్బారావు భార్య పద్మావతి కూతురు వినయ రెవెన్యూ అధికారులు , వైసీపీ నేతల వల్లే ఆత్మహత్య చేసుకున్నారని ఆత్మ హత్యకు కారకులైన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి న్యాయ స్థానంలో కఠినంగా శిక్ష పడేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) అన్నమయ్య జిల్లా జిల్లా కార్యవర్గ సభ్యులు యం సాంబశివ మంగళవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. తనది సంక్షేమ రాజ్యమని ప్రకటించుకుంటూ నవరత్నాల పేరుతో మోసం చేస్తున్న ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి పాలనకు చేనేత కుటుంబ ఆత్మహత్య, అనంతపురం కలక్టరేట్ వద్ద జరిగిన దళిత గర్భిణి మహిళ ఆకలి చావు సాక్షి భూతాలుగా ఉన్నాయన్నారు.

ఈ ఘటనపై రాష్ట్ర ప్రభుత్వం స్పందించక పోవడం దుర్మార్గం అన్నారు. ఎటువంటి అవినీతి తావులేకుండా నేరుగా లబ్దిదారు లకే పథకాలు అందిస్తున్నామని ప్రభుత్వం గొప్పలు చెబుతున్నా, క్షేత్రస్థాయిలో అవినీతి తారా స్థాయిలో ఉందన్నారు .ముఖ్యమంత్రి సొంత జిల్లాలో చోటుచేసుకున్న వైసిపి నాయకుల దురాగతాలకు సర్కారే బాధ్యత వహించాలన్నారు. బాధిత కుటుంబానికి తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం ఎక్స్‌గ్రేషియో కోటి రూపాయలు చెల్లించాలని పెద్ద కూతురుకు ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని, తిరిగి వారి భూమిని వారికే స్వాధీనం చేయాలని డిమాండ్ చేశారు.

టీడీపీని ఆదరించి నల్లారి కిషోర్ ను గెలిపించండి

బాబు షూరిటీ-భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమంలో తనూజా రెడ్డి



విశాలాంధ్ర- పీలేరు: ప్రజల సంక్షేమం, ప్రజాస్వామ్య పరిరక్షణ, యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం,మహిళల్ని సంప న్నులు చేయడం కోసం టీడీపీ,బిజెపి, జనసేన మూడు పార్టీల జండా అజెండా ఒక్కటేనని కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి కిషోర్ కుమార్ రెడ్డినిభారీ మెజారిటీతో గెలిపించాలని ,తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, పీలేరు నియోజకవర్గ అభ్యర్థి నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి సతీమణి నల్లారి తనూజా రెడ్డి అన్నారు.ఆమె పీలేరు పట్టణంలోనిజండా మాను వీధి, పెద్దమసీదు వీధి పలు వీధుల్లోబాబు షూరిటీ- భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమంలో ఇంటింటికి తిరిగి కూటమి పార్టీల మేనిఫెస్టోలో ఉన్న పథకాలను ఇంటింటా వివరించారు.ఆమె మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు పెట్టుబడులు,రప్పించి,స్థానికులకు ఉద్యోగ అవకాశాలు కల్పించి కులమతాలకు అతీతంగా సంక్షేమాలు అందించి రాష్ట్రం మొదటి స్థానంలో చంద్రబాబు ఉంచారన్నారు. ఉమ్మడి అభ్యర్థి కిషోర్ కుమార్ రెడ్డిని గెలిపించు కోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అనుబంధ సంఘాలు, నల్లారి అభిమానులు మహిళలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

చీటింగ్ కేసులో వ్యక్తిని అరెస్ట్ చేసిన పీలేరు సీఐ



విశాలాంధ్ర-పీలేరు: చీటింగ్ కేసులో నంద్యాలకు చెందిన వ్యక్తిని అరెస్టు చేసినట్లు పీలేరు అర్బన్ సీఐ మోహన్ రెడ్డి తెలిపారు. సీఐ కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. నంద్యాల జిల్లా నుండి బండి ఆత్మకూరుకు చెందిన కొండన్న కుమారుడు ఇనపరాళ్ల బాలన్న అలియాస్ బాలరాజుకు విన్ ఇండియా ఆయుర్వేదిక్ కాస్మోటిక్ అండ్ జనరల్ స్టోర్స్ మహిమ ఆయుర్వేదం అనే సంస్థలు ఉన్నాయి.బాలన్నకు ప్రకాశం జిల్లా కనిగిరి కి చెందిన ఐజాక్ అనే వ్యక్తి తోడయ్యాడు. బాలన్న ఐజాక్ ఇరువురు కలిసి పీలేరు పరిసర ప్రాంతాల్లో ఉపాధ్యాయులతో పరిచయాలు పెంచుకొని అందులో మల్లికార్జున,మురళిను కలిసి తమ సంస్థలో లక్ష డిపాజిట్ చేస్తే 20 వారాలకు దాని రెట్టింపు చేసి 1,80,000 ఇస్తామని నమ్మబలికి డిపాజిట్లు చేయించుకున్నారు. ఈ ఇద్దరి సహకారంతో ఇదే తరహాలో పీలేరుకు చెందిన మరో ఉపాధ్యాయుడు ఖాదరవల్లిని ఈ నిందితులిద్దరూ పలుమార్లు కలిసి నమ్మకం కల్పించారు. దీంతో ఆ ఉపాధ్యాయుడు వద్ద 77 లక్షలు డిపాజిట్ చేయించుకొని అతనికి డబ్బు ఇవ్వకుండా మోసగించారు. ఇలా పీలేరు పరిసరాల్లో 50 మంది వద్ద 8 కోట్ల రూపాయల వరకు ఆ సంస్థలపై డిపాజిట్ చేయించుకున్నారు. అందులో 4కోట్లు తిరిగి ఇచ్చారు. అనంతరం వీరు బోర్డు తిప్పేసి సెల్‌ఫోన్ స్విచ్ ఆఫ్ చేసి అజ్ఞాతంలోకి వెళ్ళిపోయారు. దీంతో మోసపోయామని గ్రహించిన పీలేరుకు చెందిన ఖాదర్ వల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించామని తెలిపారు.ఈ నేపథ్యంలో పోలీసులు మంగళవారం తిరుపతి మార్గంలో ఉన్న నిందితుడు బాలన్నను అరెస్టు చేశామని తెలిపారు. అతని వద్ద నుంచి 35 లక్షల నగదు ఒక ప్యార్చునల్ కారు సెల్‌ఫోన్ స్వాధీనం చేసుకున్నామని సీఐ వివరించారు. పరారీలో ఉన్న మరో నిందితుడు ఐజాక్ కోసం గాలింపు చర్యలు చేపట్టామని సీఐ వెల్లడించారు. కేసులో పురోగతి సాధించిన సీఐతో పాటు అర్బన్ ఎస్ఐ నరసింహుడు క్రైమ్ పార్టీ సిబ్బంది రామచంద్ర,విజయ్, జగదీష్ లను రాయచోటి డిఎస్పి మహబూబ్బాషా ప్రత్యేకంగా అభినందించారు.

శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాలలో క్యాంపస్ రిక్రూట్మెంట్ ట్రైనింగ్ ప్రోగ్రాం ప్రారంభం

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాలలో 3 వ సంవత్సరం ఇంజనీరింగ్ చదువుతున్న విద్యార్థిని విద్యార్థుల కోసం మ్యాక్స్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్, హైదరాబాద్ సంస్థ వారి ఆధ్వర్యంలో క్యాంపస్ రిక్రూట్మెంట్ ట్రైనింగ్ శిక్షణ తరగతులు ప్రారంభించారు .ఈ కార్యక్రమానికి రిసోర్స్ పర్సన్ గా సంస్థనుంచి కోటేశ్వర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత పోటీ ప్రపంచంలో అర్థమెటిక్ మరియు ఆప్టిట్యూడ్ ప్రశ్నలకు తక్కువ సమయంలో మ్యాగ్జిమం లాజిక్ మరియు మినిమం మ్యాథమెటిక్స్ వంటి ప్రయత్నం ద్వారా సాధన చేయాలని సాధారణ స్థాయి విద్యార్థులకు కూడా ఈ శిక్షణ తరగతులు ద్వారా ఉద్యోగ సాధన సులభమవుతుందని తెలియజేశారు. శ్రీ సాయి విద్యా సంస్థల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ ఎం. సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ కళాశాల నుండి ప్రస్తుతం చదువుతున్న విద్యార్థిని విద్యార్థులు విప్రో మరియు టిసిఎస్ వంటి బహుళజాతి సంస్థలకు ఎంపికయ్యారని కావున మిగిలిన విద్యార్థినీ విద్యార్థులు ఈ శిక్షణా తరగతుల అవకాశాలను సద్వినియోగం చేసుకుని ప్రాంగణ ఎంపికలకు సిద్ధం కావాలని సూచించారు. ప్రస్తుత సాఫ్ట్వేర్ రంగంలో అపారమైన ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని రీజనింగ్, అర్థమెటిక్ మరియు కమ్యూనికేషన్ స్కిల్స్ మెరుగు పరుచుకుని ఈ చివరి సంవత్సరంలోనే ఉద్యోగ అవకాశాలను అందిపుచ్చుకోవాలని సూచించారు .క్రమశిక్షణ మరియు అంకితభావంతో కృషి చేస్తే అనుకున్న లక్ష్యాన్ని సులువుగా చేరుకోగలరని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు వివిధ అంశాలపై ఉన్న సందేహాలను నివృత్తి చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి.బాలాజీ ,ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ అధికారి కొత్తపల్లి ఇంతియాజ్, వివిధ విభాగాల అధిపతులు అధ్యాపకులు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

వైభవంగా నూతన విగ్రహ ప్రతిష్ట మహోత్సవం

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: సంబేపల్లి మండలం దుద్యాల గ్రామం వద్దేపల్లి లో నూతనంగా నిర్మించిన శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో వైభవంగా మంగళవా రం రెండో రోజు శ్రీ వెంకటేశ్వర స్వామి ధ్వజస్తంభ నూతన విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమం గ్రామస్తులు నిర్వహించారు. వేద పండితుల మంత్రోచ్ఛ ర్ణల మధ్య హోమం నిర్వహించారు. అభిషేకాలు మంగళహారతులు భక్తులకు తీర్థ ప్రసా దాలను అందించా రు. సాయంత్రం ప్రదోషకాల పూజలు అభిషేకాలు దీక్షా హోమాలు సహస్రనామ కుంకుమార్చన నిర్వహించారు . విగ్రహ ఊరేగింపు కార్యక్రమం రాత్రికి నిర్వహిస్తున్నట్లు తెలిపారు. బుధవారం ఉదయం యంత్ర ప్రతిష్ట విగ్రహ ప్రతిష్ట చేపట్టనున్నట్లు తెలిపారు. వేద పండితులు ప్రాణ ప్రతిష్ట చేపట్టి భక్తులకు మంగళ హారతులు తీర్థ ప్రసాదాలను అందజేయనున్నట్లు తెలిపారు. శ్రీదేవి భూదేవి సమేత వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరు కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

నారాయణమ్మ భౌతిక కాయానికి నివాళులు అర్పించిన సుగవాసి

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: అన్నమయ్య జిల్లా రాయచోటి పట్టణం పాత రాయచోటిలో టీఎనఎసఎఫ్ కటారు శివ తల్లి నారాయణమ్మ గుండెపోటుతో మంగళవారం మధ్యాహ్నం మరణించారు. విషయం తెలిసిన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, టీటీడీ పాలకమండలి మాజీ సభ్యులు, రాయచోటి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు సుగవాసి ప్రసాద్‌బాబు విచ్చేసి భౌతిక కాయానికి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో నాయకులు సుగవాసి శ్రీనివాసులు, మన్నేరు రామాంజనేయులు, శరత్, సహాదేవ పాల్గొన్నారు.

నెరవేరిన కొత్రాళ్ల దళిత వాడ వాసుల కల..

- దశాబ్దాల రహదారి సమస్యకు శాశ్విత పరిష్కారం



విశాలాంధ్ర-రాయచోటిటౌన్: సంబేపల్లె మండలం దుద్యాల గ్రామంలోని కొత్రాళ్ల దళిత వాడకు ఎన్నో సంవత్సరాలుగా రహదారి లేకపోవడం వల్ల అనేక ఇబ్బందులు పడుతుండేవారు.ఈ ప్రాంతానికి వైయస్సార్ చేయూత కార్యక్రమం కోసం వచ్చిన ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి గారి దృష్టికి కొత్రాళ్ల దళిత వాడ వాసులు తీసుకు వచ్చారు.రహదారి సమస్యపై స్థానిక ప్రజలతోనూ, వైఎస్ఆర్ సిపి సీనియర్ నాయకులు, రాయలసీమ విధ్యాసంస్థల అధినేత ఆనంద్ రెడ్డి , బసిరెడ్డి, వడ్డీ వెంకట రమణా రెడ్డి లతో శ్రీకాంత్ రెడ్డి చర్చించి, రహదారి సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి , ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డిల సూచనల మేరకు ఆనంద రెడ్డి,బసిరెడ్డి, వడ్డీ వెంకట రమణా రెడ్డి లు చొరవ తీసుకుని, వెంటనే రహదారి చుట్టూ భూములు ఉన్న రైతులతో మాట్లాడి, ఒప్పించి తమ సొంత నిధులు వెచ్చించి రహదారి నిర్మాణాలకు శ్రీకారం చుట్టారు.ఈ నేపధ్యంలో సదరు రహదారిని స్థానిక నాయకుల తో కలసి ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి సందర్శించి, రహదారి నిర్మాణాలుపై సంతృప్తి వ్యక్తం చేసి, రహదారి నిర్మాణానికి కృషి చేసిన వైఎస్ఆర్ సిపి నాయకులు ఆనంద రెడ్డి, బసిరెడ్డి,వడ్డీ వెంకట రమణా రెడ్డి లను, సహకరించిన రైతులను అభినందించారు. రాబోయే రోజుల్లో సిసి రోడ్డును కూడా నిర్మింప చేస్తామని శ్రీకాంత్ రెడ్డి హామీ ఇచ్చారు.

హర్షం వ్యక్తం చేసి కృతజ్ఞతలు తెలిపిన కొత్రాళ్ల దళిత వాడ వాసులు...: ఎన్నో ఏళ్ల రహదారి సమస్య పరిష్కారం కావడంపై కొత్రాళ్ల హరిజనవాడ వాసుల్లో హర్షాతిరేకాలు వ్యక్తం అవుచున్నాయి.తమ సమస్యకు శాశ్విత పరిష్కారం చూపిన ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి, రాయలసీమ విద్యా సంస్థల అధినేత ఆనంద రెడ్డి,వైఎస్ఆర్ సిపి సీనియర్ నాయకులు బసిరెడ్డి,మండల జె సి ఎస్ కన్వీనర్ వడ్డీ వెంకట రమణా రెడ్డి ,వైస్ ఎంపిపి మీసాల భాగ్యమ్మ, ఆంజనేయులు తదితర గ్రామ నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. వైఎస్ఆర్ సిపి నాయకులు చేసిన మేలు మరువలేమని, వారికి జీవితాంతం రుణపడి వుంటామని కొత్రాళ్ల హరిజన వాడ వాసులు తెలిపారు.

విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో పాల్గొన్న ప్రసాద్ బాబు

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: చిన్నమండం మండలం దేవ గుడిపల్లె గ్రామం కురవపల్లెలో మంగళవారం శ్రీ కోదండ రామాలయ విగ్రహ ప్రతిష్ట మహోత్సవ ప్రారంభ గణపతి పూజ కార్యక్రమంలో ఆలయ కమిటీ మరియు గ్రామ ప్రజలు ఆహ్వానం మేరకు టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, టీటీడీ పాలక మండలి మాజీ సభ్యులు, రాయచోటి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు సుగవాసి ప్రసాద్ బాబు హాజరై పూజలు చేసి ప్రారంభించారు. తదుపరి అలయ కమిటి మరియు గ్రామ ప్రజలు ప్రసాద్ బాబుకు గజమాల వేసి శాలువ కప్పి సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మల్లికార్జున, వెంకటరమణ, నారాయణ, రాంబాబు, శంకర ,ఆంజనేయులు, అశోక్, ఆంజనేయులు ,కిరణ్ ,వెంకటరమణ ,వెంకటపతి, పెద్దయ్య, ప్రవీణ్, పెద్దయ్య, ప్రమోద్, మహేష్, సురేష్, సుగవాసి శ్రీనివాసులు, మన్నేరు రామాంజనే యులు, ముని, వాకా వాసు,కోటి తదితరులు పాల్గొన్నారు.

కష్ణాజలాల క్రెడిట్ ఎవరిదో?

విశాలాంధ్ర-పులివెందుల: పులివెందుల నియోజకవర్గంలో నలు దిశలా చేరిన కృష్ణాజలాల అంశం తెరపైకి రానుంది. ఎన్నికల వేళ ఈ అంశాన్ని వివిధ రాజకీయ పార్టీల నాయకులు తమదంటే తమదే నంటూ గొప్పలు చెప్పుకోవడం కనిపిస్తోంది. కృష్ణాజలాల పూర్వా పరాలను పరిశీలిస్తే..కృష్ణాజలాల రాకతో సుమారు నాలుగు దశాబ్దాలకాలం నాటి ఈ ప్రాంత రైతుల ఆకాంక్ష నెరవేరింది. చిత్రావతిలో కృష్ణాజలాలు పుష్కలంగా ఉండటంతో రైతులు కూడా వివిధ రకాల పంటలు సాగు చేసుకుంటున్నారు. గతంలో వర్షాధారంపై ఆధారపడి సాగు చేసుకునే రైతులకు కృష్ణాజలాలు కాస్త ఊరటనిస్తున్నాయి. చెరువుల్లోనూ చెక్‌డ్యామ్‌ల లోనూ పంట కాల్వలోనూ నీరు ఉండటంతో గొట్టపుబోర్లలో కూడా నీరు సమృ ద్ధిగా ఉంది. కృష్ణాజలాల రాకముందు సాగునీటి కోసం ఈ ప్రాంత రైతులు అష్టకష్టాలు పడేవారు. అప్పట్లో కరువు కాటకాలు, దుర్భిక్ష పరిస్థి తులు ఎదుర్కొన్నారు. ఒక ఏడాది వర్షం వస్తే తదనంతరం కరువు పరిస్థితులు నెలకొనేవి. చివరకు గొట్టపు బోర్లలో కూడా నీటి మట్టం తగ్గిపోవడంతో రైతుల పరిస్థితి దయనీయంగా మారింది. ఒక వైపు వర్షాభావ పరిస్థితుల వల్ల పంటలు పండగ, మరోవైపు అరకొరగా పండిం చిన దిగుబడికి గిట్టుబాటు ధర లభించక రైతులు సతమతమయ్యేవారు. సాగునీరు లభించని పక్షంలో చీనీ, సన్ననిమ్మ వంటి ఉద్యాన పంటలు నిట్టనిలువునా ఎండిపోయాయి. దీంతో విధిలేని పరిస్థితుల్లో ఎండిన చీనీచెట్లు, సన్ననిమ్మ చెట్లకు రైతులు గొడ్డలికి పనిచెప్పాల్సి రావడం హృదయ విదారకరం. అలాగే మరికొంత మంది రైతులు చీనీచెట్లను తెగనరికి వంట చెరుకుగా బొగ్గులబట్టీలకు విక్రయించు కోవాల్సిన దుస్థితి ఎదురైంది. పాతాళ అంచులుతాకేదాక లోతుచేసి నా గంగ పైకిరాని పరిస్థితి. ఇక 1500 నుంచి రెండువేల అడుగు లు లోతుచేసినా నీరు దొరకని పరిస్థితి. ఇలా కరువు కాటకాలు, దుర్భిక్ష పరిస్థితులను ఎదుర్కొన్న అన్నదాతలకు కాలం కలిసొచ్చింది. కలిసిసొచ్చే కాలానికి నడిసొచ్చే కొడుకు పుడుతారన్న నగ్న సత్యం దివంగతనేత, ఉమ్మడి మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి చొరవతో అన్నదాతల కల సాకారమైంది. ఈ ప్రాంత వాసి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక సాగునీటి రంగంపై ఓ ఆలోచనకు వచ్చారు. జలజయజ్ఞం కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. గండికోట ప్రాజెక్టు నిర్మాణం పులివెందుల ప్రాంత రైతులకు శ్రీరామరక్ష అన్న వైఎస్సార్ ఆశయం బలపడింది. దీంతో ఆయన హయాంలో గండికోట ప్రాజెక్టు సుమారు 80 నుంచి 90శాతం వరకు నిర్మాణ పనులు పూర్తయ్యాయి. ఆ తర్వాత మూడేళ్ల కాలం అంటే 2014 వరకు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లో ఉన్నా గండికోట ప్రాజెక్టు నిర్మాణం ఎక్కడ వేసిన గొంగలి అక్కడే అన్న చందంగా మారింది. ఇక 2014లో అధికారం చేపట్టిన టీడీపీ అధినేత చంద్రబాబు గండికోట పూర్తి నిర్మాణానికి చేయూతనందించారు. గండికోట ప్రాజెక్టు మిగులు నిర్మాణ పనులు చంద్ర బాబు హయాంలో పూర్తయ్యాయి. దీంతో పైడిపా లెం, చిత్రావతి ప్రాజెక్టులకు నీరందించేందుకు మార్గం సుగ మమైం ది. 2016లో అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు హయాంలో గండ కోట నుంచి పైడిపాలెం రిజర్వాయర్‌కు నీళ్లు వచ్చాయి. తదు పరి ఏడాది అంటే 2017లో పైడిపాలెం నుంచి ఎత్తిపోతల పథకం ద్వారా చిత్రావతికి నీరందించారు. 2019లో అధికారం చేట్టిన వైసీపీ అధినేత వైఎస్ జగన్ సాగునీటి రంగంపై తండ్రి వైఎస్సార్ తరహాలో దృష్టి సారించారు. జగన్ పాలనలో అటు గండికోట ఇటు చిత్రావతి ప్రాజెక్టులకు పూర్తి స్థాయిలో నీటిని చేర్చారు. చిత్రావతిలో సుమారు 10టీఎంసీల నీరు ఉండేలా జగన్ ప్రభుత్వం చర్యలు చేపట్టింది. దీంతో పులివెం దుల నియోజకవర్గ ప్రాంతంలో చెరువు లలో కూడా నీరు పుష్కలంగా ఉంది. దీంతో 200 అడుగులు లోతు చేస్తే చాలు గంగ పైకి వస్తోందని రైతులు చెబుతున్నారు. రానున్న ఎన్నికల్లో కృష్ణాజలాల క్రెడిట్‌ను ప్రధానాంశంగా చేసుకోనున్నారు.

జగన్ ప్రభుత్వానికి బీసీలు, బ్రాహ్మణులు బుద్ధి చెప్పాలి

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : రాష్ట్రంలోని బీసీలు బ్రాహ్మ ణులందరూ వచ్చే ఎన్నికల్లో వైకాపా ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పాలని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు గుండ్లకుంట శ్రీరాములు ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్రంలో పేదలను చంపి వాళ్ళ రక్తం తీసుకొని అన్నంలో కలుపుకొని తినే సంస్కృతి ఉందని ధ్వజమెత్తారు. ప్రపంచానికి నాగరికత నేర్పిన చేనేతలను అతి దారుణంగా హింసించి వేధిస్తూ అన్యాయంగా పొట్టన పెట్టుకుంటు న్నారని వైకాపా పాలన పై విరుచుకుపడ్డారు. కష్టపడి సంపా దించుకున్న ఆస్తులకు కూడా రక్షణ లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు.అర్చకులపై దాడి దుర్మార్గం కాకినాడ శివాలయంలో అర్చకులుగా పనిచేస్తున్న సాయి శర్మ, విజయ్ కుమార్ శర్మ పై జరిగిన దాడిని తీవ్రంగా ఖండించారు. దాడికి పాల్పడిన నిందితుడికి మద్దతిస్తున్న ఆలయ ఈవో, కాకినాడ జిల్లా దేవాలయ శాఖ అధికారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. వైకాపా అధికా రంలోకి వచ్చినప్పుడు నుండి అర్చ కులపై దాడులు పెరిగాయన్నారు. బ్రాహ్మణ సంక్షేమాన్ని తుంగలో తొక్కిన వైకాపాకు వచ్చే ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని పిలుపు నిచ్చారు.త్రాగునీటి సమస్యను పరిష్కరించండి జిల్లాలో నెలకొన్న త్రాగునీటి సమస్యను పరిష్కరించాలని జిల్లా అధికారులను కోరారు. వైయస్సార్ జిల్లాలోని 36 మండ లాలను కరువు మండలాలుగా ప్రకటించాలని కోరారు.

సంక్షేమ పథకాల అమలు సీఎం జగన్‌తోనే సాధ్యం

విశాలాంధ్ర- సిద్దవటం : సిద్దవటం మండలం ఉప్పరపల్లి గ్రామపంచా య తీలో రాజంపేట నియోజకవర్గ అసెంబ్లీ అభ్యర్థి, అమర్నాథ్ రెడ్డి పార్లమెంట్ అభ్యర్థి మిథున్ రెడ్డి గెలుపు కోసం ప్రతి ఒక్కరూ ఆశీర్వదించాలని సిద్దవటం మండల వైసీపీ ఇన్చార్జ్ మేడ మధుసూదన్ రెడ్డి అన్నారు. బుధవారం ఉప్పరపల్లిలో గడప గడప తిరుగుతూ రాష్ట్ర ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలపై ప్రతి ఒక్కరికి కరపత్రాలు పంపిణీ చేస్తూ వైయస్సార్ పార్టీని ఆదరించాలని తెలియజేశారు. ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందాలం టే రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికే సాధ్యమని రాష్ట్ర బడ్జెట్ ఆర్థికంగా ఇబ్బందులు ఉన్నా కూడా చెప్పిన మాట ప్రకారం నవరత్నాల్లో భాగంగా ఇంటికి సంక్షేమ పథకాలు అందించిన ఘనత వైయస్సార్ పార్టీకే చెల్లుతుం దని మండల వైసీపీ ఇన్చార్జ్ మధుసూదన్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యుడు రఘునాథ్ రెడ్డి, రాజంపేట వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి అమర్నాథ్ రెడ్డి,అనిల్ కుమార్ రెడ్డి వైయస్సార్ పార్టీ మహిళా కార్యదర్శి ఏకుల రాజేశ్వరి రెడ్డిసర్పంచ్ బాలాజీ మండల ఉపాధ్యక్షులు ప్రతి నిధి ఈశ్వరయ్య, సుబ్బారెడ్డి మాజీ సర్పంచ్ కె.వి సుబ్బయ్య తదితర వైసిపి కార్యకర్తలు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

పేదల భవిష్యత్‌ను మరింత గొప్పగా మార్చేందుకు మేమంతా సిద్ధం

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడప నగరంలోని వైఎస్సార్ జిల్లా అధ్యక్షులు వారి క్యాంప్ కార్యాలయం నందు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పల్లెకొండు సంపత్, చైతల్య ఆధ్వర్యంలో ఈనెల 27వ తేదీన జరగబోవు మేమంతా సిద్ధం పోస్టర్‌లను కడప నగర మేయర్ వైఎస్సా ర్సీపీ వైఎస్సార్ జిల్లా అధ్యక్షులు, కడప, రాజంపేట పార్ల మెంటల్ రీజినల్ కో ఆర్డినేటర్ సురేష్‌బాబు ఉప ముఖ్య మంత్రి యస్‌బి అంజాద్‌బాషా సిద్ధం పోస్టర్లను ఆవిష్కరిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదల భవిష్యత్ ను జగనన్న నేపథ్యంలో మరింత గొప్పగా మార్చేందుకు సిద్ధం అని రేపు జరగబోయే భాహిరంగ సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

వైసీపీలో ప్రతి ఒక్కరికీ సముచిత స్థానం: డిప్యూటీ సీఎం

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో కష్టపడ్డ వారికి సముచిత స్థానం కల్పించడంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరవాతే మిగతా పార్టీలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి అంజద్‌భాష స్పష్టం చేశారు. కడప జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధిగా కడప మాసాపేటకు చెందిన సీనియర్ నాయకుడు గుండ్లపల్లి గరుడాద్రిని ఎంపిక చేశారు. ఈ క్రమంలో కడపలోని అపూర్వ కళ్యాణ మండపంలో జిల్లా వైసీపీ అధ్యక్షుడు, మేయర్ సురేష్ బాబు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి అంజాద్ బాషాల చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందజేశారు. త్వరలో జరగనున్న ఎన్నికలలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ విజయానికి ప్రతి ఒక్కరికి కృషి చేయాలని సూచించారు. జిల్లా అధికార ప్రతినిధిగా నియమితులైన గుండ్లపల్లి గరుడాద్రిని వైసీపీ నేతలు ఘనంగా సత్కరించారు. తనపై నమ్మకం ఉంచి బాధ్య తలు అప్పగించిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్, రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి అంజద్ భాష కడప ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి, కడప మేయర్ సురేష్ బాబులతో పాటు ఇతర నాయకులకు గరుడాద్రి ధన్యవాదా లు తెలిపా రు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షుడు సుబ్బా రెడ్డి, సోషల్ వెల్ఫేర్ బోర్డు చైర్మన్ పులి సునీల్ కుమార్, మార్కెట్ యార్డ్ చైర్మన్ బంగారు నాగయ్య యాదవ్, నాయకులు జయ చంద్రారెడ్డి తోటా కృష్ణ, రామ్మోహన్ రెడ్డి, దాసరి శివ సాయి, హుస్సేన్, ఎల్లారెడ్డి, రమేష్ రెడ్డి, సాయి దత్త, మధు, కార్పొరేటర్లు బాలకృష్ణారెడ్డి, రామలక్ష్మణ రెడ్డి, త్యాగరాజు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్లు, ఎస్సీ సెల్ నాయకులు, ఇతర ముఖ్య సనేతలు పాల్గొన్నారు.

కార్మికుడుని కొట్టిన చలపతిరెడ్డిపై చర్యలు తీసుకోవాలి : ఏఐటీయూసీ

విశాలాంధ్ర-పోరుమామిళ్ల రూరల్ : పోరుమామిళ్ల పట్టణంలోని రంగసముద్రం పంచాయితీలో స్వచ్ఛభారత్ కార్మికుడుని కొట్టి, అసభ్య పదజాలంతో దూషించిన దేశాయ్ వెంకట చలపతి రెడ్డిపై చర్యలు తీసుకోవాలని పంచాయితీ ఈవో రాజీవ్ రెడ్డికి, సర్పంచ్ రవి ప్రకాష్ రెడ్డికి వినతి పత్రం అందించి విధులు బహిష్కరించిన పంచాయితీ కార్మికులు న్యాయం చేయాలని ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి పిడుగుమస్తాన్ డిమాండ్ చేశారు. ఈ సంద ర్భంగా ఏఐటీయూసీ నాయకులు మస్తాన్ మాట్లాడుతూ గతంలో చలపతి రెడ్డి అనే వ్యక్తి నలుగురు పంచాయితీ సిబ్బందిపై ఈ విధంగానే దుర్భాషలాడి, అసభ్య పదజాలంతో హేళన మాట్లాడుతున్న పంచాయితీ కార్మికులను ఈ విధంగా దూషించి కొట్టడం తిట్టడం వంటి పనులు చేసినప్పటికీ కార్మికులకు ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం వలన, ప్రవర్తనలో మార్పు రాకపోవడం నీతిమాలిన చర్య అని వారన్నారు. పంచాయితీ కార్మికులు వారి ప్రాణాలను సైతం లెక్కచేయకుండా వీధిలో, డ్రైనేజీ, లైటింగ్ వేయడం త్రాగునీరు సమస్య రాకుండా చూడడం, కుక్క, పంది, ఆవు, మనిషి, రకరకాల జీవరాసులు చనిపోతే వాటిని శుభ్రం చేసి ప్రజలకు ఎటువంటి వ్యాధులు, ఇబ్బంది కలవకుండా చూడడం వలన ఈరోజు ప్రజలు ప్రశాంతంగా ఉన్నారు లేకపోతే పట్టణం ఏవిధంగా ఉంటుందో ఒకసారి ఆలోచించు కోవాలని ప్రజలు పంచాయతీ సిబ్బందిపై, హరితరాయ బారులు వంటి కార్మికుల పైన కొట్టిన దుర్భాషలాడిన దేశాయ్ చలపతి రెడ్డి పై క్రిమినల్ కేసులు నమోదు చేసి కార్మికుని న్యాయం చేయకపోతే సమ్మెను కొనసాగిస్తామని, ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో రంగసముద్రం పంచాయతీ కార్మికులు, ప్రసాద్, గణేష్, గోపన్న, మధు, లక్ష్మీదేవి, చిన్న, యేసు రత్నం, మధురవాణి, రాజా, జయన్న, మేరీ, కార్మికులు పాల్గొన్నారు.

అడుసు తొక్కేదెలా.. అడుగువేసేదెలా...

అధ్వానస్థితిలో వేంపల్లె ప్రధాన రహదారి

విశాలాంధ్ర-వేంపల్లె: వేంపల్లె పంచాయతీ పరిధిలో అందులో ప్రధాన రహదారి అధ్వానంగా ఉంది. రోడ్లు విస్తరణలో భాగంగా ఇరువైపులా కట్టడాలను కూల్చివేశారు. స్థానిక ఐటిఐ మొదలుకుని వేంపల్లె చివరన అభయాంజ నేయస్వామి వరకు నడవాలన్నా వాహనాలల్లో వెళ్లాలన్నా తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. దుమ్ముధూళీ దాటికి తాళలేక ప్రజలు అష్టకష్టాలు పడుతున్నారు. ఇలా నెలల తరబడి వేంపల్లె ప్రజలు ఎదుర్కొంటున్న దుస్థితి. ఈ నరకయాతన ఎన్నాళ్లని ప్రశ్నిస్తే అధికారుల సమాధానం దొరకదు. వైఎస్ జగన్ ముఖ్యమంత్రిగా అధికార బాధ్యతలు చేపట్టిన తర్వాత వేంపల్లెను సుందరీకరణగా తీర్చిదిద్దేం దుకు సంకల్పించారు. అందులోనా రోడ్ల విశాలంగా ఉంటే ఆ అందం వేరుగా ఉంటుంది. ఇంత వరకు బాగానే ఉంది. జగన్ ఆశయం కూడా మంచిదే. ఇందుకు ప్రజలు కూడా హర్షిస్తున్నారు. కానీ నిర్మాణ పనులు చూస్తే దేవుడు వరమిచ్చినా పూజారి వరమివ్వడన్న సామెత గుర్తుకు వస్తోంది. జగన్ పాలన కూడా ఐదేళ్లు పూర్తికావస్తోంది. రేపోమాపో ఎన్నికల నోటిఫికేషన్ విడుదలకాగానే జగన్ ఆపద్ధర్మ ముఖ్యమంత్రి అవుతారు. అలాగే వివిధ కార్యక్ర మాలకు జగన్ అనేక మార్లు వేంపల్లె వైపు విచ్చేశారు. కానీ అధ్వానంగా ఉన్న రహదారి గురించి అధికారపార్టీ నాయకులు సీఎం జగన్ దృష్టికి తీసుకెళ్లారో లేదో తెలియ దు. కానీ నిర్మాణ పనులు మాత్రం ఎక్కడ వేసిన గొంగలి అక్కడే అన్న చందంగా ఉన్నాయి. వేంపల్లె పంచాయతీ పరిధిలో దాదాపు రెండుకిలోమీటర్ల మేర ఈ పరిస్థితి దాపురించి ఉంది. దుమ్ముధూళీ అనుకుంటే పొరబాటు వీటికి తోడు సైడు కాల్వల్లో మురుగునీరు తాండవిస్తోంది. మరి మురుగునీరు నిల్వ ఉంటే దోమలు సంతానోత్పత్తి చెంది వివిధ రకాల వ్యాధులకు కారణమవు తాయన్న విష యం అధికారులకు తెలియనిదేమీలేదు. మరి ఈ రహదారి నిర్మాణం ఎప్పటి పూర్వవుతుంతో దేవుడికే ఎరుక అని స్థానికులు చెబుతున్నారు. ఇప్పటికైనా అధికారం యంత్రాం గం స్పందించి రహదారి విస్తరణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని, అలాగే మురుగునీరు లేకుండా పారిశుద్య చర్యలు చేపట్టాలని టీడీపీ నాయకుడు డాక్టర్ డివి సుబ్బారెడ్డి ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ఖాజీపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన అధికారి

విశాలాంధ్ర -కడప: జిల్లాలోని ఖాజీపేట ప్రాథమిక ఆరో గ్య కేంద్రాన్ని మంగళవారం రాత్రి 8: 15 నిమిషాలకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె నాగరాజు విజిట్ చేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రాత్రి డ్యూటీలో ఉన్న స్టాఫ్ నర్స్ టి.లక్ష్మీ కాంతమ్మ ను విచారించి, రికార్డ్స్ తనిఖీ చేసినారు. స్టాఫ్ నర్స్ కు తగు సలహాలు సూచనలు ఇచ్చి నారు. కార్యక్రమంలో వాచ్ మెన్ చెన్నయ్య పాల్గొన్నారు.

పులివెందుల వాసిపై హత్య యత్నం

విశాలాంధ్ర -మదనపల్లి : పులివెందుల వాసిపై కోడి కత్తులతో దాడి చేసి హత్యా యత్నంకు పాల్పడ్డ ఘటన మంగళవారం మదన పల్లెలో వెలుగు చూసిం ది. తీవ్రకలకలం రేపిన ఘటనపై ఆస్పత్రి ఔట్ పోస్టు పోలీసుల కథనం.. పులివెం దులకు చెందిన శ్రీనివాసులు తన చెల్లెలు ను మదనపల్లె మండలం లోని సీటీఎంలో కాపురం ఉంటున్న శేఖర్ కు ఇచ్చి పెళ్లి చేశాడు. కొంత కాలానికి శేఖర్ చనిపోవడంతో వారి దగ్గరి బంధువులు ఆమె ఆస్తిపై కన్నేశారు. కొంత కాలంగా ఆమెను బెదిరిస్తూ వేదిస్తుండ డంతో అన్నకు ఫోన్ చేసిసీ టీఎం కు పిలుసుకుంది. ఆస్తికోసం గొడవలు వద్దని శ్రీనివాసు లు బంధు వులకు నచ్చజెప్పారు. వినకపోవడంతో వారిపై తాలూకా పోలీసులకు ఫిర్యాదు చేశాడు. దీంతో ఆగ్రహించిన ప్రత్యర్థు లు ఇద్దరు కలసి రాత్రి శ్రీనివాసులు పై కోడి కత్తితో దాడి చేసి హత్యా యత్నంకు వడిగట్టారు. తీవ్రంగా గాయపడ్డ బాధితున్ని స్థానిక జిల్లా ఆస్పత్రికి తరలించగా డాక్టర్లు వైద్యం అందించారు. ప్రాణా పాయం లేదని చెప్పడంతో కుటుంబ సభ్యులు ఊపిరి పీల్చుకున్నా రు. తాలు క పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

చెక్ పోస్టులపై డేగ కన్ను

సెబ్ అసిస్టెంట్ కమిషనర్ సుధాకర్ రెడ్డి

విశాలాంధ్ర -రామసముద్రం: రాష్ట్ర సరిహద్దులలో చెక్పోస్టులపై డేగ కన్ను పెట్టినట్లు మంగళగిరి హెడ్ క్వార్టర్ సెబ్ అసిస్టెంట్ కమిషనర్ సుధాకర్ రెడ్డి తెలిపారు మంగళవారం ఆయన అన్నమయ్య జిల్లా చిత్తూరు జిల్లా లలోని సరిహద్దు చెక్పోస్టులైన వీకోట చీకల బైలురామసముద్రం పలమనేరు నరహరి పేట తనిఖీ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటివరకు ఎన్నికల నోటిఫికేషన్ వె లువడిన తర్వాత 15 మద్యం కేసులను పట్టుకున్నట్లు చెప్పారు ఎక్కడ ఎలాంటి వివక్ష కు తావు లేకుండా కమిషనర్ రవి ప్రకాష్ ఆదేశాల మేరకు సిబ్బంది పని చేస్తున్నట్లు చెప్పారు మద్యం నాటు సారా అక్రమ రవాణా పై ఉకుపాదం మోపుతామని చెప్పారు ప్రజలకు ఏలాంటి ఇబ్బందులు లేకుండా మద్యం రవాణాపై ప్రత్యేక దృష్టి సారించినట్లు చెప్పారు కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా చిత్తూరు జిల్లా సెబ్ అధికారులు శ్రీనివాసులు శ్రీధర్ రావు సిఐ హసీనా భాను తదితరులు పాల్గొన్నారు